# ప్రజాపాలన

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 168 విశాఖపట్నం | గురువారం 4 మార్చి 2021 | 8 పేజీలు | వెల : 5.00


కొత్తగా పుట్టుకొస్తున్న వ్యాధులతో పోరాటానికి

## సిద్ధంగా ఉండండి

ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



**చెన్నై, ప్రజాపాలన ప్రతినిధి :** కరోనా మహమ్మారి వంటి కొత్తగా పుట్టుకొస్తున్న వ్యాధులను ఆరంభంలోనే ఎదుర్కొని వాటితో పోరాడేందుకు సిద్ధంగా ఉండాలని శాస్త్రవేత్తలు, పరిశోధకులకు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సూచించారు. హఠాత్తుగా, మునుపెన్నడూ చూడని సమస్యలు, మహమ్మారులను ఎదుర్కొనే విషయంలో మనమెంతటి అప్రమత్తత ప్రదర్శించాలనే అంశాన్ని కరోనా నేర్పించిన విషయాన్ని ఎప్పటికీ గుర్తుంచుకోవాలని సూచించారు.'గ్లోబల్ బయో ఇండియా–2021' సదస్సు ముగింపు సమావేశం, అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో అంతర్జాల వేదిక ద్వారా ఉపరాష్ట్రపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కొంతకాలంగా వివిధ పరిశ్రమలకు, రంగాలకు బయోటెక్నాలజీ వెన్నెముకగా

మిగతా 2లో..

# సహకార వ్యవస్థలు పారదర్శకంగా ఉండాలి

## సహకార రంగంపై సీఎం వైఎస్ జగన్ సమీక్ష

**అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి :** సహకార వ్యవస్థలు పారదర్శకంగా ఉండాలని, ఎక్కడా కూడా అవినీతి ఉండకూడదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సహకార రంగంపై క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సహకార బ్యాంకులు, ప్రాథమిక సహకార వ్యవసాయ పరపతి సంఘాల పనితీరుపై సీఎం వైఎస్ జగన్‌కు అధికారులు వివరాలు అందజేశారు. కడప, కర్నూలు, అనంతపురం, ఏలూరు డీసీసీబీలు నిర్వీర్య దశలో ఉన్నాయని అధికారులు నివేదించారు. వాటి లైసెన్స్‌లు కూడా రద్దయ్యే అవకాశం ఉందని తెలిపారు. 45 శాతం పీఏసీఎస్‌లు పూర్తిగా నష్టాల్లో ఉన్నాయని వెల్లడించారు. 49 శాతం మండలాలకు డీసీసీబీ బ్రాంచ్ నెట్‌వర్క్‌తో అనుసంధానం లేదని, తక్కువగా రుణాలు ఇవ్వడంతోపాటు మోసాలు అధికంగా జరుగుతున్నాయని వెల్లడించారు. కేవలం పంటరుణాలకే పరిమితం అవుతున్నాయని తెలిపిన అధికారులు సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా వాడుకోవడం లేదని వివరించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ, సహకారశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ పూనం మాలకొండయ్య, సహకారశాఖ స్పెషల్ సెక్రటరీ వై మధుసూదనరెడ్డి, కమిషనర్ అండ్ రిజిస్ట్రార్ ఆఫ్ కోపరేటివ్ సొసైటీస్ బాబు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

**సహకార వ్యవస్థ బలోపేతం – సిఫార్సులు**

సహకార వ్యవస్థను బలోపేతం చేసి, సమర్థవంతగా నడపడానికి యాజమాన్య పద్ధతుల్లో ఎన్ఏబిసీఓఎన్ఎస్ (నాబార్డ్ కన్సల్టెన్సీ సర్వీసెస్–నాబ్కాన్స్) సిఫార్సులపై



సమావేశంలో చర్చించారు. సమగ్రమైన బ్యాంకు సేవలు కోసం ఆప్కాబ్, డీసీసీబీల నుంచి పీఏసీఎస్‌ల వరకు కంప్యూటరీకరణ చేయాలని సీఎం జగన్ సూచించారు. పీఏసీఎస్‌లు క్రెడిట్ సేవలతో పాటు నాన్ క్రెడిట్ సేవలు కూడా అందించాలని, పీఏసీఎస్ నెట్‌వర్క్‌ను మరింత విస్తరించాలని ఆదేశించారు. ఇందులో భాగంగా ప్రతీ 3 ఆర్బీకేలకు ఒక పీఏసీఎస్ ఉండేలా చూడాలని ప్రతిపాదించారు. ఆప్కాబ్, డీసీసీబీ బోర్డుల్లో నిపుణులైన వారిని నియమించాలని అన్నారు. వ్యవసాయం, బ్యాంకింగ్, ఆర్థిక, అకౌంటెన్సీల్లో నిపుణులైన వారిని బోర్డుల్లోకి తీసుకురావాలని సిఫార్సు చేశారు. బోర్డుల్లో మూడింట ఒక వంతు మందిని డైరెక్టర్లుగా నియమించాలని, బోర్డులో సగం మంది ప్రతి రెండున్నర సంవత్సరాలకు విరమించేలా ఏపీసీఎస్ యాక్ట్‌కు సవరణ తీసుకురావాలని పేర్కొన్నారు. అలాగే పీఏసీఎస్‌ల్లో కూడా మూడింట ఒక వంతు మంది ప్రొఫెషనల్స్‌ను తీసుకురావాలని, గ్రామ సచివాలయాల్లో వ్యవసాయ అసిస్టెంట్లను పీఏసీఎస్ సభ్యులుగా తీసుకురావాలని తెలిపారు. ఈ మేరకు చట్ట సవరణకు సీఎం అంగీకారం తెలిపారు. పీఏసీఎస్‌ల్లో క్రమం తప్పకుండా నిపుణులైన వారితో ఆడిటింగ్‌కు నిర్ణయం తీసుకోగా రిపోర్టుల్లో వ్యత్యాసం కనిపిస్తే ఏంచేయాలన్న దానిపైన కూడా కార్యాచరణ ఉండాలని సీఎం అన్నారు. థర్డ్‌పార్టీతో స్వతంత్రంగా విచారణ చేయించాలని ఆదేశించారు.

## మున్సిపోల్స్.. జిల్లాల వారిగా ఏకగ్రీవాల వివరాలు

**అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం ముగిసింది. ఎన్నికలు జరుగనున్న 12 కార్పొరేషన్లు, 75 మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 17,418 నామినేషన్లు దాఖలు కాగా, 2,900 మందికిపైగా అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. కాసేపట్లో అభ్యర్థుల తుది జాబితాను రాష్ట్ర ఎన్నికల కమీషన్ అధికారికంగా ప్రకటించనుంది. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ఈనెల 10న జరుగనుండగా, 14న ఫలితాలు వెలువడునున్నాయి. ఇక ఏకగ్రీవాల విషయానికొస్తే.. పంచాయతీ ఎన్నికల తరహాలోనే ఈ ఎన్నికల్లోనూ వైఎస్సార్సీపీ తన హవాను కొనసాగించింది.




**చిత్తూరు కార్పొరేషన్‌లో వైఎస్సార్సీపీ పాగా..**

చిత్తూరు కార్పొరేషన్ పరిధిలోని 50 డివిజన్లకు గాను 37 డివిజన్లు ఏకగ్రీవం కావడంతో ఎన్నికలతో సంబంధం లేకుండా కార్పొరేషన్‌ను వైఎస్సార్సీపీ కైవసం చేసుకంది. దీంతోపాటు జిల్లాలోని పుంగనూరు, పలమనేరు మున్సిపాలిటీలు కూడా వైఎస్సార్సీపీ ఖాతాలో చేరాయి. మంత్రి పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పుంగనూరు మున్సిపాలిటీలో మొత్తం 31 వార్డులను వైఎస్సార్సీపీ ఏకగ్రీవం చేసుకుంది. ఇక పలమనేరు మున్సిపాలిటీలో 26 వార్డులకు గాను 18 వార్డులు, నగరి మున్సిపాలిటీలో 7 వార్డుల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థుల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మదనపల్లి మున్సిపాలిటీలో 35 వార్డులకు గాను 15 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. తిరుపతి కార్పొరేషన్ పరిధిలోని 19 డివిజన్లను వైఎస్సార్సీపీ ఏకగ్రీవం చేసుకుంది.

**వైఎస్సార్ జిల్లాలో తిరుగేలేదు..**

పులివెందుల మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మొత్తం

మిగతా 2లో..

## జగన్ ఢిల్లీ పర్యటన వాయిదా

**అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి :** ఏపీ సీఎం జగన్ ఢిల్లీ పర్యటన వాయిదా పడింది. అయితే ఇంకా ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్‌షా అపాయింట్‌మెంట్ ఖరారు కాలేదు. వచ్చే వారం జగన్ ఢిల్లీ వెళ్లే అవకాశముందని పార్టీ వర్గాలు చెబుతున్నారు. గురువారం తిరుపతిలో దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల సదస్సుకు అమిత్‌షా హాజరు కావాల్సి ఉంది. అక్కడే ఆయనను కలవొచ్చునని సీఎం భావించారు. అయితే అమిత్ పర్యటన రద్దుతో.. ఆయన అపాయింట్‌మెంట్ కోరుతూ లేఖ రాశారు. అనుమతి రాగానే ఢిల్లీకి వెళ్లాలని జగన్ భావిస్తున్నారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

## విజయసాయిరెడ్డి వ్యాఖ్యలపై గంటా స్పందన



**విశాఖ, ప్రజాపాలన ప్రతినిధి :** తాను పార్టీ మారుతున్నట్లు చాలాసార్లు ప్రచారం జరిగిందని.. దాన్ని ఇప్పటికీ ఖండిస్తూనే ఉన్నానని మాజీ మంత్రి, తెదేపా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. గంటా పార్టీ మారే అవకాశముందంటూ వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆయన స్పందించారు. విజయ సాయి ఏ లక్ష్యంతో మాట్లాడారో అర్థం కావడం లేదన్నారు. సీఎంకు తాను ఎలాంటి ప్రతిపాదనలు పంపానో ఆయన చెప్పాలని గంటా డిమాండ్ చేశారు. గంటా శ్రీనివాస రావు అనుచరుడు కాశీ విశ్వనాథ్

మిగతా 3లో..

## నామినేషన్ల ఉపసంహరణను వీడియో తీసి.. పుటేజీలను ఎన్నికల రికార్డుగా భద్రపర్చాలి : ఎస్ఇసి



**అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి :** మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ఉప సంహరణలను యాంత్రికంగా అనుమతించొద్దనే అభ్యర్థిత్వాన్ని ఉప సంహరించుకోవడానికి సంబంధించిన కార్యకలాపాలను రిటర్నింగ్, ఎన్నికల అధికారులు వీడియో తీయించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనరు నిమ్మగడ్డ రమేష్‌కుమార్ ఆయా జిల్లా కలెక్టర్లను బుధవారం ఆదేశించారు. సిసి పుటేజీలను ఎన్నికల రికార్డుగా భద్రపర్చాలని సూచించారు. మూడో పక్షం నుంచి నామినేషన్ల ఉపసంహరణలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించొద్దన్నారు. పొద్దుటూరు మున్సిపల్ కమిషనరు సెలవులో వెళ్లినందున సహాయ కమిషనరుకు ఆ బాధ్యతలు అప్పజెప్పినట్లు పేర్కొన్నారు. పలు రాజకీయ పార్టీల నుంచి బలవంతంగా తమ అభ్యర్థులను విత్‌డ్రా చేయిస్తున్నారని, మూడో పక్షం నుంచి నామినేషన్ల ఉపసంహరణలు జరుగుతున్నాయని ఎస్ఇసికి


మిగతా 3లో..

## తిరుపతిలో బాలుడు కిడ్నాప్

**తిరుపతి, ప్రజాపాలన ప్రతినిధి :** అలిపిరి బాలాజీ లింకు బస్టాండు వద్ద బాలుడు కిడ్నాప్‌నకు గురైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాలుడి అపహరణ పట్టణంలో కలకలం సృష్టిస్తోంది. ఈ సంఘటన గత నెల 27న జరుగగా ఆలస్యంగా

మిగతా 3లో..



## కొత్తగా పుట్టుకొస్తున్న వ్యాధులతో పోరాటానికి సిద్ధంగా ఉండండి

(మొదటిపేజీ తరువాయి)

నిలుస్తోందని పేర్కొన్నారు. పారిశ్రామిక విధానానికి నాలుగు ప్రధాన స్తంభాలైన సృజనాత్మకత (సరికొత్త ఆలోచన), అభివృద్ధి, స్థానిక ప్రతిభ, ఉన్నత విలువల ఆధారిత సంరక్షణ వంటి ఆధారంగా నిర్మితమైన భారత బయోటెక్ రంగం, బయో ఎకానమీ (జీవ ఆర్థిక వ్యవస్థ) దిశగా పరివర్తనం చెందుతోందన్నారు.కరోనా మహమ్మారి కారణంగా తలెత్తిన ఆరోగ్య సంక్షోభాన్ని నివారించేందుకు భారత బయోటెక్నాలజీ విభాగం చేసిన కృషిని ఉపరాష్ట్రపతి ప్రశంసించారు. వీరి కృషి కారణంగానే కరోనా పరీక్షల కిట్లు, టీకాలు, ఆధునిక రక్షణ పరికరాలు, పరీక్షాకేంద్రాల సామర్థ్యం పెంపు, వైరస్ నియంత్రణ తదితర అంశాలను గుర్తుచేస్తూ, కరోనాపై పోరాటాన్ని భారతదేశం ముందుండి నడిపిన తీరు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.'వసుధైవ కుటుంబకం', తోటివారి గురించి ఆలోచించడం, మన దగ్గరున్న దాన్ని వారితో కలిసి పంచుకోవాలన్న సనాతన నైతిక విలువల స్ఫూర్తితో భారతదేశం వివిధ దేశాలకు కరోనా టీకాను సరఫరా చేస్తున్న విషయాన్ని కూడా ఉపరాష్ట్రపతి ప్రస్తావించారు. కరోనా టీకా పంపిణీ విషయంలో భారతదేశం అనుసరిస్తున్న విధానానికి గానూ మన ప్రధాని నరేంద్రమోదీకి ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ కృతజ్ఞతలు తెలిపారన్నారు. బయోటెక్ రంగంలో ఉన్న అపారమైన అవకాశాలను, శక్తి సామర్థ్యాలను మరింత ప్రోత్సహించాలన్న ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం ఈ రంగంలోని పారిశ్రామిక వేత్తలకు సత్వర అనుమతులతో పాటు ఇతర నిబంధనలను మరింత సులభతరం చేస్తోందన్నారు. 'ప్రభుత్వం తీసుకుంటున్ ఈ నిర్ణయాల కారణంగా స్పష్టమైన సానుకూల ప్రభావం కనబడుతోంది. కరోనా నేపథ్యంలోనూ ఆవిష్కర్తలు, వివిధ సాంకేతికతలు, ఉత్పత్తులు పెరగడమే ఇందుకు సాక్ష్యం' అని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. 2025 నాటికి 150 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.11 లక్షల కోట్లు) లక్ష్యంతో ముందుకు వెళ్తున్న భారత బయోటెక్ రంగం, దేశ ఆర్థిక ప్రగతిలో కీలక భూమిక పోషించేందుకు సిద్ధమవుతోందన్న ఉపరాష్ట్రపతి, విద్యాసంస్థలు, పరిశ్రమలు పరస్పర సమన్వయంతో కృషిచేస్తూ యువతకు నైపుణ్యాన్ని అందించడం ద్వారా ఈ లక్ష్యంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మేకిన్ ఇండియా నినాదంతో ఆత్మనిర్భర భారత నిర్మాణంలో పాలుపంచుకోవడం ద్వారా బయోటెక్ రంగం బయో ఎకానమీగా మారాలన్న లక్ష్యాన్ని వేగంగా చేరుకోగలదన్నారు. ఈ దిశగా కేంద్రం తీసుకొస్తున్న విధానపరమైన నిర్ణయాలు ఈ రంగంలో సుస్థిరమైన అభివృద్ధికి బాటలు వేస్తాయనే విశ్వాసం తనకుందని ఉపరాష్ట్రపతి తెలిపారు. వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలు ఎదుర్కొంటున్న సవాళ్ల విషయంలోనూ పరిష్కారాలు చూపించే సామర్థ్యం బయోటెక్నాలజీ రంగానికి ఉందని ఉపరాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కేంద్ర వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ హర్షవర్ధన్, డీబీటీ కార్యదర్శి డాక్టర్ రేణు స్వరూప్, సి.ఐ.ఐ. డైరక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, బయోకాన్ చైర్‌పర్సన్ డాక్టర్ కిరణ్ మజుందార్ షా, ప్రపంచ ఆరోగ్య సంస్థ భారత ప్రతినిధి డా. రోడెరికో హెచ్. ఆఫ్రిన్ సహా పలువురు బయోటెక్ రంగ ప్రముఖులు, శాస్త్రవేత్తలు, నిపుణులు, వివిధ అంకుర సంస్థల ప్రతినిధులు అంతర్జాల వేదిక ద్వారా హాజరయ్యారు.

## మున్సిపోల్స్.. జిల్లాల వారిగా ఏకగ్రీవాల వివరాలు

(మొదటిపేజీ తరువాయి)

33 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాయచోటి మున్సిపాలిటీలోని 34కు 34 వార్డులు, ఎర్రగుంట్ల మున్సిపాలిటీ లోని 20 వార్డుల్లో 13 స్థానాల్లో, బద్వేలు మున్సిపాలిటీలోని 35 వార్డులకు గాను 10 వార్డుల్లో, ప్రొద్దుటూరు మున్సిపాలిటీలోని 41 వార్డులకు గాను 9 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కడప కార్పొరేషన్‌లోని 50 డివిజన్లలో 23 స్థానాల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

వైఎస్సార్‌సీపీ ఖాతాలో డోన్, ఆత్మకూరు మున్సిపాలిటీలు..

కర్నూల్ జిల్లాలోని డోన్ మున్సిపాలిటీని వైఎస్సార్‌సీపీ కైవసం చేసుకుంది. మున్సిపాలిటీ పరిధిలోని 32 వార్డులకు గాను 22 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆత్మకూరు మున్సిపాలిటీ పరధిలోని 24 వార్డులకు గాను 15 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కర్నూలు కార్పొరేషన్‌లోని 34, 35 డివిజన్లలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నంద్యాల మున్సిపాలిటీలో 42 వార్డులకు గాను 12, ఆళ్ళగడ్డ మున్సిపాలిటీలోని 27 వార్డులకు గాను 8, ఎమ్మిగనూరు మున్సిపాలిటీలో 2, ఆదోని మున్సిపాలిటీలో 9, నందికొట్కూరు మున్సిపాలిటీలోని 29 వార్డులకు గాను 4 వార్డులో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అనంతపురం జిల్లాలోని గుత్తి మున్సిపాలిటీలో 6 వార్డులు, ధర్మవరం మున్సిపాలిటీలో 10 వార్డులు, గుంతకల్లు మున్సిపాలిటీలోని 3 వార్డులు, తాడిపత్రిలో 2 వార్డులను వైఎస్సార్‌సీపీ ఏకగ్రీవం చేసుకుంది.

ప్రకాశం జిల్లాలో మాచర్ల మున్సిపాలిటీలో 31 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చీరాల మున్సిపాలిటీలోని 33 వార్డులకు గాను 3, గిద్దలూరు మున్సిపాలిటీలో 20 వార్డులకు 7, మార్కాపురం మున్సిపాలిటీలోని 35 వార్డులకుగాను 5 వార్డులు, కనిగిరి నగర పంచాయతీలోని 20 వార్డులకు గాను 7 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నెల్లూరు జిల్లాలోని సూళ్లూరుపేట మున్సిపాలిటీలోని 25 వార్డులకు గాను 13 వార్డుల్లో, ఆత్మకూరు మున్సిపాలిటీలోని 23 వార్డుల్లో 6 వార్డులు, నాయుడుపేట మున్సిపాలిటీలోని 25కి గాను 21 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మాచర్ల, పిడుగురాళ్ల వైఎస్సార్‌సీపీ క్లీన్‌స్వీప్..

గుంటూరు జిల్లాలోని మాచర్ల, పిడుగురాళ్ల మున్సిపాలిటీలు వైఎస్సార్‌సీపీ క్లీన్‌స్వీప్ చేసింది. మాచర్ల మున్సిపాలిటీలోని మొత్తం 31 వార్డుల్లో, పిడుగురాళ్లలోని మొత్తం 33 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వినుకొండ మున్సిపాలిటిలో 7, రేపల్లె మున్సిపాలిటీలో 4, సత్తెనపల్లిలో 2, తెనాలిలో 2, గుంటూరు కార్పొరేషన్‌లో 1 డివిజన్( 48వ డివిజన్)ను వైఎస్సార్‌సీపీ కైవసం చేసుకుంది.

కృష్ణా జిల్లా ఉయ్యూరు నగర పంచాయతీలో 2 వార్డులు, తిరువూరు నగర పంచాయతీలో 2 వార్డులు, నూజివీడు మున్సిపాలిటీలోని 32 వార్డులకు గాను 2 వార్డులను వైఎస్సార్‌సీపీ ఏకగ్రీవం చేసుకుంది.

తూర్పు గోదావరి జిల్లా రామచంద్రాపురం, తుని మున్సిపాలిటీల్లోనూ వైఎస్సార్‌సీపీ హవా కొనసాగింది. రామచంద్రాపురం మున్సిపాలిటీలో 28 వార్డులకు గాను 10 వార్డులు, తుని మున్సిపాలిటీలోని 30 వార్డులకుగాను 15 వార్డులు, అమలాపురం మున్సిపాలిటీలోని 30 వార్డులకు గాను 6, పిఠాపురంలో 6, సామర్లకోటలో 28 వార్డుల్లో 2, ముమ్మిడివరంలో 20 వార్డుల్లో 1 వార్డును వైఎస్సార్‌సీపీ ఏకగ్రీవం చేసుకుంది.

పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు కార్పొరేషన్‌లో 3 డివిజన్లు, కొవ్వూరు మున్సిపాలిటీలో 9 వార్డులు, నర్సాపురం మున్సిపాలిటీలో 31 వార్డులకు గాను 3 వార్డులను వైఎస్సార్‌సీపీ ఏకగ్రీవం చేసుకుంది.

విశాఖ జిల్లాలోని యలమంచిలి మున్సిపాలిటీలో 25 వార్డులకు గాను 3 వార్డులను వైఎస్సార్‌సీపీ కైవసం చేసుకుంది.

శ్రీకాకుళం జిల్లా పాలకొండ మున్సిపాలిటీలో 20 వార్డులకుగాను 2 వార్డులు, పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో 31 వార్డులకు గాను 2 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ ఏకగ్రీవం.

విజయనగరం జిల్లా పార్వతీపురం మున్సిపాలిటీలోని 30 వార్డులకు గాను 6 వార్డులు, బొబ్బిలి మున్సిపాలిటీలో 1 వార్డులో వైఎస్సార్‌సీపీ ఏకగ్రీవం.

# పంచాయతీ స్థలం అక్రమణకు రంగం సిద్ధం..?

### స్థలం ఒకచోట.. సర్వే నెంబర్ మరొకటి వేసి రిజిస్ట్రేషన్

### భాగస్వాములైన రెవిన్యూ, పంచాయతీ అధికారులు



గుంటూరు బ్యూరో...ప్రజాపాలన : కారంపూడి నడీబొడ్డున పల్నాడు ఐనాక్స్ థియేటర్ ఎదురుగా గల లక్షల విలువ చేసే పంచాయతీ స్థలాన్ని ఆక్రమించేందుకు కొందరు ప్రయత్నాలు సాగిస్తున్నారు. స్థలం ఒకచోట ఉండగా సర్వేనెంబర్ మరొకటి వేసి రిజిస్ట్రేషన్ చేయించారని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆక్రమణ స్థలంపై రెవెన్యూ అధికారులకు మరియు పంచాయతీ అధికారులకు లక్షల్లో ముడుపులు అందినట్లు సమాచారం గతంలో మండలంలో పనిచేసిన పంచాయతీ, రెవెన్యూ అధికారులు దీనిపై భారీ స్థాయిలో లబ్దిపొందారని ముఖ్యంగా సర్వేయర్ కు భారీగానే ముడుపులు ముట్టజెప్పినట్లు సమాచారం. భూమి ఉన్న యజమానికి పక్కనే కొంత ల్యాండ్ ఉండటం దాని పక్కనే పంచాయతీ స్థలం ఉండటం కొంత కలిసి వచ్చింది గతంలో ఇక్కడ ఉన్న పంచాయతీ స్థలాన్ని కొంతమంది ఆక్రమించుకుని వ్యాపారాలు సాగిస్తున్నట్లు ప్రజల్లో చర్చసాగుతుంది. గత ఆక్రమణదారులను ఏమీ చేయలేని వారు ఇప్పుడు ఆక్రమిస్త ఏం చేస్తారు అంటూ ఒక అడుగు ముందు కేసి లక్షల విలువ చేసే భూమిని కబ్జా చేసేందుకు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు. సర్వే నంబర్ 301 పోరంబోకు సంబందించిన భూమిలో 14 సెంట్లు ఉన్నట్లు సమాచారం. దేశం పార్టీకి చెందిన గుండా. నరసింహారావు అనే వ్యాపారి పంచాయతీ స్థలాన్ని కబ్జా చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు విశ్వాసనీయ సమాచారం. గతంలో పంచాయతీ అధికారులుగా పనిచేసిన కొందరు అధికారులు ఈ ప్రదశంలో చికెన్, మటన్ షాపులు ఏర్పాటు చేయించాలని భావించారు. దీనితో గతంలో ఆ అధికారులు భూమిని సర్వే చేయవలసిందిగా రెవిన్యూ అధికారులను కోరినట్లు తెలుస్తుంది. ఇటీవల ఈ స్థలనికి అనుకోని పంచాయతీ శాఖ సైడ్ డ్రైనేజీని కూడా నిర్మించినప్పటికి స్థలాన్ని పంచాయతీ స్వాధీనంలోకి తీసుకోలేకపోయారన్న విమర్శలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి. ఇటీవల పంచాయతీ స్థలనికి అను కోని కొనుగోలు చేసిన వ్యాపారి ఈ స్థలన్ని కబ్జా చేసేందుకు సిమెంట్ పోల్స్ ను కూడా ఏర్పాటు చేశారు. ఇక్కడ సెంటు 6 లక్షల నుండి 10 లక్షల వరకు ఉండటంతో లక్షలు విలువైన పంచాయతీ స్థలం పరులపాలు అవుతున్న వాటిని రక్షించాలన్న ఆలోచన ఇక్కడ పంచాయతీ అధికారులకు తట్టనే తట్టదు. గతంలో గ్రామంలో హడావిడి చేసి ఆక్రమణలు తొలగించిన ఓ తహసీల్దార్ ఇదే పంచాయతీ స్థలం విషయమై పక్క స్థలందారులకు నోటీసులు కూడా పంపినట్లు సమాచారం. దీనితో అధికారిని మ్యానేజ్ చేసుకొని స్థలాన్ని పొందేందుకు కబ్జాదారులు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు దృష్టిసారించి లక్షలు విలువచేసే పంచాయ తీ స్థలం కబ్జా కాకుండా రెవిన్యూ శాఖ అధికారులు తక్షణమే స్పందిం చి సర్వే చేపట్టి పంచాయతీ స్థలాన్ని పరిరక్షించాలని ప్రజలు భావిస్తున్నారు.

**పంచాయతీ కార్యదర్శి వివరణ**

దీనిపై కార్యదర్శి కాశి విశ్వనాథం మాట్లాడుతూ ఈ స్థలంపై కొలతలు నిర్వహించాలని రెవెన్యూ అధికారులకు అర్జీ పెట్టి కొలతలు వేయాలని కొరతామని అన్నారు. పంచాయతీ భూమి ఉన్న ఎడల స్థలాన్ని స్వాధీనం చేసుకుంటామని తెలిపారు.

# రామోజీ సామ్రాజ్యంలో 4 పత్రికల మూసివేత!

**...కె.ఎ.మునిసురేష్ పిళ్లై**

**ఎడిటర్, ఆదర్శిని**



**విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి):** తెలుగు మీడియా మొఘల్,ఉషోదయ సంస్థల అధినేత రామోజీరావు అప్రతిహత మీడియా సామ్రాజ్యంలో నాలుగు పత్రికలను మూసివేశారు. 43ఏళ్ల సుదీర్ఘమైన చరిత్ర ఉన్న చతుర, విపుల లతో పాటు బాలలకోసం ప్రారంభించిన 'బాలభారతం', ఎంతో ప్రతిష్ఠాత్మకమైన 'తెలుగువెలుగు' పత్రికల్ని కూడా మూసేశారు.

43ఏళ్ల కాలంపాటు ఒక నిర్దిష్టమైన సాహిత్య ప్రయోజనానికి కట్టుబడి తెలుగు భాషకు, తెలుగు సాహిత్యానికి నిరుపమానమైన సేవలు అందించిన విపుల– చతుర ఇక లేవు అన్న విషయం చదువరుల మనసునొప్పిం చేదే. ఏ ఫార్మాట్ లోనూ ఈ నాలుగు పత్రికలు ఇకముందు ఉండబోవు. తొమ్మిదేళ్ల ప్రాయమున్న సాహిత్య పత్రిక, తెలుగు భాషోద్ధరణ అన్న సంకల్పంతో పురుడు పోసుకున్న 'తెలుగువెలుగు', ప్రత్యేకించి బాలలకోసమే పుట్టిన ఎనిమిదేళ్ల వయసున్న పసిబాలుడి వంటి 'బాలభారతం' పత్రిక కూడా ఇక ముందు కనిపించబోవు. ఈ నాలుగు పత్రికల్ని మూసివేస్తున్నట్టుగా.. వీటిని ప్రచురిస్తున్న రామోజీఫౌండేషన్ తరఫున వారి మేనేజింగ్ ట్రస్టీ అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు ఒక సుదీర్ఘమైన లేఖను.. వారి వెబ్ సైట్ teluguvelugu.inలో కూడా పెట్టారు. ఈనాడు స్థాపించిన మూడు నాలుగేళ్ల తర్వాత.. దినపత్రికలో అప్పటికి సాహిత్యానికి స్థానం ఇవ్వని రామోజీరావు.. తానేమీ దానికి వ్యతిరేకం కాదన్నట్టుగా ప్రత్యేకించి సాహిత్యం కోసమే ప్రారంభించిన పత్రికలు విపుల, చతుర తెలుగు సాహిత్య ప్రియుల కుటుంబాల్లో ఒక భాగంగా మారిపోయినాయి.

యావత్ ప్రపంచంలోని అత్యుత్తమ కథాసాహిత్యాన్ని తెలుగు పాఠకులకు చేరువ చేసే అనన్యమైన పత్రికగా విపుల గుర్తింపు తెచ్చుకుంది. అలాగే ప్రతి నెలా ఒక నవలతో పాఠకులను అతి స్వల్ప ధరకే అలరించే పత్రికగా చతుర అందరి మదిలో నిలిచిపోయింది. మధ్య మధ్యలో ఎన్ని ఒడిదొడుకులు వస్తున్నప్పటికీ.. ఈ రెండు పత్రికల్ని నిరాటంకంగా నడుపుతూ వచ్చారు రామోజీ రావు. 2012లో 'తెలుగువెలుగు' మాసపత్రికను ప్రారంభించారు. . ఆ తర్వాత ఏడాదికే పిల్లలకోసం చాలా ఉత్తమ ప్రమాణాలతో 'బాలభారతం' ను కూడా ప్రారంభించారు. కరోనానంతర పరిణామాలు, మీడియాలో వచ్చిన కుదుపులు.. ఈ పత్రికల ఉసురు తీసినట్లుగా కనిపిస్తోంది.

కరోనా సంక్షోభం మీడియా మీద తీవ్రమైన ప్రభావం చూపిన గత ఏడాదిలో.. ఈనాడు దినపత్రికలో కూడా అనేక మార్పు చేర్పులు, ప్రతిష్టంభనలు ఏర్పడ్డాయి. ఎన్నడూ లేనిది– సిబ్బందికి లేఆఫ్‌లు ప్రకటించారు. వేలమంది సిబ్బంది.. నెలలో సగం రోజుల పని లేక.. వేతనము లేక అలమటించిపోయారు. ఈనాడు సర్క్యులేషన్ కూడా దారుణంగా పడిపోయింది. కొన్ని నెలలపాటు.. అసలు పత్రికను ప్రింట్ చేస్తే 'పాఠకులకు చేరవేయడం' అనేది గగనం అయిపోయింది. ఇలాంటి విపత్కర పరిస్థితుల్ని ఎదుర్కొన్న సంస్థ.. ఆ కష్టనష్టాలను సిబ్బందికి కూడా పంచింది! ఒక్క ఈనాడు మాత్రమే కాకుండా.. యావత్ మీడియా ప్రపంచంలో వేలాది మంది జీవితాలు గందరగోళంగా మారాయి. ఇదే సమయంలో ఈ నాలుగు పత్రికల (విపుల, చతుర, తెలుగువెలుగు, బాలభారతం) ముద్రణ కూడా ఆగిపోయింది. ప్రింటింగ్ ఆపేసి.. వాటిని కేవలం ఈ–పత్రికలుగా రూ పొందించి.. ఆన్లైన్ ఎడిషన్లో మాత్రం అప్‌లోడ్ చేయడం ప్రారంభించారు. నిజానికి సాహిత్యప్రియులకు అది కూడా జీర్ణం కాకపోయినప్పటికీ.. ఏదో ఒక మాధ్యమంలో వాటి మనుగడ సాగుతుందనే అభిప్రాయం ఉండేది, కరోనా సంక్షోభ వాతావర ణం ముగిశాక ఏదో ఒకనాటికి తిరిగి ప్రారంభం అవుతాయనే నమ్మకం ఉండేది. అయితే ఇవాళ అది కూడా అంతరించిపోయింది. పెరుగుతున్న భారం, అంతర్జాతీయంగా మీడియా లో వస్తున్న మార్పుల వలన వీటిని మూసివేస్తున్నట్లు యాజమాన్యం ప్రకటించింది.

తిరుగులేని రామోజీ సామ్రాజ్యంలో...

రామోజీరావు ఏ పని చేసినా.. అనన్యమైన ప్రణాళికతో అనితర సాధ్యంగా చేపడతారని, చేపట్టిన ప్రతి పనినీ సక్సెస్ చేస్తారని పేరుంది. దానికి తగ్గట్టుగానే.. ప్రపంచంలో ఇతరత్రా ఆశలూరించే ఎన్నిరకాల కొత్త వ్యాపార పోకడలు వస్తున్నప్పటికీ.. ఒక అతిపెద్ద వ్యాపార సంస్థ అయినా అన్నింటివైపు దృష్టి సారించకుండా.. మీడియాలో మాత్రం తమ తిరుగులేని గుత్తాధిపత్యాన్ని కొనసాగిస్తూ వచ్చారు. తెలుగు మీడియా మొఘల్, తెలుగు ముర్డోక్ వంటి ముద్దుపేర్లను ఆయన అభిమానులనుంచి సంపాదించుకున్నారు. అయితే, ఆయన సామ్రాజ్యంలో మూతపడినవి కూడా మీడియా వ్యాపారాలు మాత్రమే.

రామోజీ గ్రూపులో ఉన్న అనేక వ్యాపారాల్లో 'సోమ' బ్రాండ్‌తో వచ్చిన కూల్ డ్రింక్ మాత్రం ఆదిలోనే దెబ్బతింది. ఈనాడు తర్వాత.. అంతే స్థాయిలో ప్రారంభం అయిన ఆంగ్ల దినపత్రిక Newstime 20 ఏళ్ల కిందట మూతపడింది. ఇప్పుడు ఈ నాలుగు సాహిత్య పత్రికలు మూతపడ్డాయి. ఈనాడు కాకుండా రామోజీ రావు ఎంతో ఇష్టపడే, రైతుల వికాసం కోసం పనిచేసే 'అన్నదాత' మిగిలి ఉంది.

ఈ నాలుగింటి మూతతో సాహిత్య పాఠకుల ఆశలు దారుణంగా దెబ్బతిన్నాయనే చెప్పాలి. వీటిని కరోనా కాలంలో నిర్వహించినట్లుగా కలకాలం.. ఈ–పత్రికలుగా కొనసా గించినా కూడా.. బాగుండేదనే అభిప్రా యం పలువురిలో వ్యక్తం అవుతోంది.

**సాహిత్యానికి మార్కెట్ చచ్చిపోయిందా..**

తెలుగు సాహిత్యానికి మార్కెట్ చచ్చిపోయిందా.. లేదా, ఆ మార్కెట్ యాజమాన్యాలు ఆశిస్తున్న స్థాయిలో ఉండడం లేదా అనే మీమాంస తలెత్తుతోంది. కరోనా సంక్షోభ వాతావరణం ఏర్పడినప్పుడు.. ఆంధ్రజ్యోతి గ్రూపునుంచి వస్తున్న సాహిత్య వారపత్రిక 'నవ్య'ను మూసేశారు. ఆంధ్రభూమి వారపత్రిక కూడా మూతపడింది. మరికొన్ని పత్రికలు కూడా అంతరించిపోయా యి. ఇదే సమయంలో మరొక సంగతి కూడా గమనించడం అవసరం.

కొన్ని చిన్న సాహిత్య పత్రికలు స్వచ్ఛంగా సాహితీసేవ చేస్తూనే ఉన్నాయి. గుడిపాటి సంపాదకత్వంలో పాలపిట్ట నిరాటంకంగా నడుస్తోంది. నాణ్యమైన సాహిత్యాన్ని వారు అందిస్తున్నారు. అలాగే నెల్లూరు నుంచి కోసూరు రత్నం పబ్లిషర్‌గా ఈతకోట సుబ్బారావు సంపాదకుడిగా 'విశాలాక్షి' సాహితీ మాసపత్రిక వస్తోంది. విశాఖ నుంచి 'విశాఖ సంస్కృతి' అనే పత్రిక సన్యాసి రావు సంపాదకత్వంలో వస్తోంది. 'సహరి' ఆన్ లైన్ వారపత్రికగా ప్రతివారం.. ఈ–బుక్ ఫార్మాట్ లోనే వస్తోంది. వీరు రచయితలకు రెమ్యునరేషన్లు కూడా ఇస్తూ నడుపుతున్నారు. గొర్లి శ్రీనివాసరావు మార్గదర్శకత్వంలో నిర్వహిస్తున్న పత్రిక ఇది. ఇలాంటివి మరికొన్ని కూడా ఉన్నాయి.

'ఈనాడు'కు కూడా అంత సంక్షోభం ఉందా?

తెలుగు రాష్ట్రాల పత్రికల చరిత్రలోకి తాను అడుగుపెట్టిన నాటినుంచి ఈనాడు ఇప్పటివరకు అప్రతిహత జైత్రయాత్రను కొనసాగిస్తానే ఉంది. అలాంటి ఈనాడు కూడా కరోనా దెబ్బకు చిగురుటాకులా వణికిపోయిందా..? గ్రూపు పత్రికలను మూతపెట్టుకునే దశకు వచ్చిందా..? అనే అనుమానం పలువురిలో కలుగుతోంది. ఫౌండేషన్ తరఫున సాహిత్యానికి చేస్తున్న సేవగానే ఈ పత్రికలను భావిస్తూ వచ్చిన వారికి, ఇవి ఎలా భారంగా మారాయనే ప్రశ్న కూడా తలెత్తుతోంది. ఈ పత్రికలను వ్యాపారంగా రామోజీరావు ఎన్నడూ చూడలేదు. తొలినుంచి చతుర, విపులల మీద కూడా అడ్వర్టైజ్మెంట్ల కోసం ప్రయత్నం కూడా పరిమితంగానే ఉండేది. తెలుగువెలుగు, బాలభారతం తో పాటు అవి కూడా 'ఫౌండేషన్' గొడుగుకిందికి వచ్చిన తర్వాత.. ఇక వాటి లాభనష్టాలను సంస్థ పట్టించుకోదని, 'ఫౌండేషన్' తరఫు భాషాసేవగా అవి.. 'నిత్యం ఉషోదయాన సత్యం నినదించినట్లుగా..' ఎప్పటికీ కొనసాగుతూనే ఉంటాయని వాటి అభిమానులు అనుకున్నారు. కానీ.. వారు అనుకున్నది నిజం కాలేదు. ఆ నాలుగు పత్రికలు శాశ్వతంగా మూతపడ్డాయి.

ఈ పత్రికలు కరోనా కాలంలో కూడా ముద్రణ జరిగాయి. సాహిత్యాభిమానులకు అందుతూనే ఉన్నాయి.

ఇక్కడ ఒక సంగతి గుర్తించాల్సి ఉంది. భారం పరంగా చిన్న పత్రికలకు, పెద్ద పత్రికలకు ఒక గణనీయమైన తేడా ఉంటుంది. పత్రిక ముద్రణ వలన.. ప్రతి కాపీ మీద కొంత 'నష్టం' తప్పదనుకున్నప్పుడు.. చిన్న పత్రికలకు చిన్న నష్టం ఉంటుంది.. పెద్ద పత్రికలకు చాలా పెద్ద నష్టం ఉంటుంది. అలాంటి వ్యాపారకారణాల దృష్ట్యా చూస్తే చిన్నవి మాత్రం మనుగడ సాగించడం పెద్ద విశేషం కాదు. ఆ క్రమంలో నవ్య, ఆంధ్రభూమి వ్యాపారభారం వలన మూతపడడం వింత కాదు. కానీ.. పత్రికల నిర్వహణే రామోజీ ఫౌండేషన్ తరఫున చేపడుతున్న చతుర, విపుల, తెలుగువెలుగు, బాలభారతం మూతపడడం మాత్రం ఆశ్చర్యం.

మారుతున్న సాంకేతిక ధోరణులు అందిపుచ్చుకోలేదే..

మారుతున్న సాంకేతిక విప్లవం, మీడియా ధోరణులు, అంతర్జాల విస్తృతి, పాఠకుల అభిరుచుల నేపథ్యాన్ని కూడా మూసివేత కారణాల్లో వివరించారు. అయితే ఆ కొత్తతరం ధోరణుల్ని రామోజీ గ్రూపు లేదా రామోజీ ఫౌండేషన్ అందిపుచ్చుకోవడంలో విఫలమైందా అనే అనుమానం పలువురిలో కలుగుతోంది. కొత్తతరానికి తగ్గట్టుగా ఈటీవీ, ఈటీవీ భారత్ లను ఆయా కాలాల్లో ప్రారంభించిన రామోజీరావు సారథ్యంలో.. ఆన్లైన్ మాధ్యమంలో ఈ పత్రికల నిర్వహణ వారికి భారమైందా? అనే అనుమానమూ కలుగుతోంది.

ఈ తరంలో ఇంటర్నెట్‌లో అనేక సాహిత్య పత్రికలు వస్తున్నాయి. సారంగ, సంచిక, ఈమాట, గోతెలుగు, సుకథ, ప్రతిలిపి, గోదావరి వంటి అనేక సాహిత్య పత్రికలు ఒకదానికి ఒకటి పోటీకాకుండానే.. ఎవరికి వారు ఇంటర్నెట్ సాహిత్యపత్రికలను నడుపుతున్నారు. కొన్ని వెబ్ సాహిత్య పత్రికలు రచయితలకు రెమ్యునరేషన్లు కూడా ఇస్తున్నాయి. కొన్ని వెబ్ పత్రికలు ఇంటరాక్టివ్‌గా.. రచయితలే తమ రచనల్ని డైరక్టుగా సైట్ లో పబ్లిష్ చేసేసే తరహాలోనూ నడుస్తున్నాయి. ఇలాంటివి ఆ సంస్థకు నిర్వహణ భారం కొంత తగ్గిస్తాయి.

ఇలా చేస్తే ఎందుకు కుదరదు..?

రామోజీ ఫౌండేషన్ చెబుతున్నట్లుగా ఆర్థిక భారం అనే కారణాన్ని అర్థం చేసుకోవచ్చు. మారుతున్న పోకడల్లో భవిష్యత్తులోనైనా వీటి నిర్వహణ తలకుమించిన భారం అవుతుందనే అభిప్రాయం రామోజీ ఫౌండేషన్ లో ఉండవచ్చు. ఇప్పుడు ఈ–పత్రికలుగా నిర్వహించే క్రమంలో వచ్చిన కథలను వడపోసిన తర్వాత.. పేజీలుగా డిజైన్ చేయించడం ఒక పని.. అందుకు డిజైనర్ల వ్యవస్థ కూడా కొంత భారమే అని అనుకోవచ్చు. కానీ.. ఈ–బుక్ అనే ఫార్మాట్‌ను విస్మరించి.. కేవలం వెబ్ పత్రికగానే నిర్వహిస్తే అందులో నెలవారీ ఉండగల ఆర్థిక భారం ఎంత అనేది ఆలోచించాల్సిన విషయం. ఆ భారం చాలా పరిమితంగా మాత్రమే.. ఒక లక్ష రూపాయలకు కూడా మించకుండానే ఉంటుంది.

ఈ రోజుల్లో చాలా పత్రికలు రచయితలకు రెమ్యూనరేషన్లు ఇవ్వడం లేదు. చాలా పద్ధతిగా, గౌరవంగా ఆ సొమ్ము చెల్లించే సంస్థల్లో రామోజీ గ్రూపు ఉంది. అందుకు వారిని అభినందించాలి. అయితే ఇవాల్టి తరంలో రచయితలు ఎవ్వరూ రెమ్యునరేషన్ సొమ్ము కోసం ఆశించి రాస్తున్న వాళ్లు కాదు. భాషాభిమానం, సాహిత్యాభిమానంతో మాత్రమే రాస్తున్నవారు. రామోజీ ఫౌండేషన్ కూడా భాషకోసమే, సేవ గానే ఈ పని చేస్తున్నప్పుడు.. రచనలకు రెమ్యునరేషన్లు ఇవ్వడం సాధ్యం కాదని ఒక్క ప్రకటన చేస్తే%% అందరూ కూడా సహర్షంగా దానిని స్వాగతిస్తారు. వచ్చిన రచనల్ని వడపోయడం, వెబ్ మాధ్యమంలో అప్‌లోడ్ చేయడం మాత్రం కొనసాగించినట్లయితే.. ఆర్థిక భారం.. నెలకు లక్షకంటె ఎట్టి పరిస్థితుల్లోనూ మించదు.

ఈనాడు దినపత్రికను నిర్వహిస్తున్న సంస్థకు, తెలుగు భాషను సముద్ధరించడానికి ప్రతి పరభాషా పదానికి– సమానార్థక తెలుగు పదాలను సృష్టించి మరీ అనితరసాధ్యమైన రీతిలో భాషా సేవ చేస్తున్న రామోజీ ఫౌండేషన్ వారికి.. ఈ భారం లెక్కలోనిది కాదనే రామోజీరావు అభిమానులు, ఈనాడు ప్రియులు భావిస్తున్నారు. వికీపీడియా వంటి సంస్థలు అనేకం.. సమాచారాన్ని ఉచితంగా యావత్ ప్రపంచానికి అందుబాటులో ఉంచుతూ.. నిర్వహణ పరంగా ఎదురవుతున్న భారాన్ని పంచుకోవడానికి స్వచ్ఛంద విరాళాల్ని ఆహ్వానిస్తుంటాయి. ఈ పత్రికల విషయంలో రామోజీ గ్రూపు అలాంటి ప్రయత్నం చేసినా.. తెలుగు సాహిత్య ప్రియులు, ప్రత్యేకించి ఈనాడు గ్రూపు పత్రికల నాణ్యత మీద అభిమానం ఉన్న వారినుంచి అలాంటి విరాళాలు.. ఆ పరిమిత భారానికి తగినవిధంగా రాకపోవు. అందుకే.. అన్ని ఫార్మాట్‌ల నుంచి పత్రికల మూసివేతకు తీసుకున్న నిర్ణయంలో చిన్న పునరాలోచన, చిన్న సవరణ వస్తే బాగుంటుందని రామోజీరావు అభిమానులు, సాహిత్య ప్రియులు, తెలుగు భాషా సాహిత్య పత్రికల హితులు కోరుకుంటున్నారు. అవిరామ ప్రస్థానానికి తెరపడి, ఆగిపోయిన అద్భుత పత్రికలకు ఇది అశ్రువీడ్కోలు.

# సెల్ టవర్ నిర్మాణాలకు లైసెన్స్‌లు జారీ చేసే అధికారం కేంద్రానిదే


## సెల్ టవర్ నిర్మాణాల పై ఉన్న సందేహాలను నివృత్తి చేస్తున్న రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని



**గుడివాడ , ప్రజాపాలన ప్రతినిధి** : సెల్ ఫోన్ కంపెనీలు నిర్మించే టవర్లకు లైసెన్స్ లను జారీ చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికే ఉందని రాష్ట్ర పౌరసరఫరాలు , వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు ( నాని ) చెప్పారు . బుధవారం గుడివాడ పట్టణం రాజేంద్రనగర్లోని నివాసంలో మంత్రి కొడాలి నానిని రాజేంద్రనగర్ 8 వ లైన్ కు చెందిన పుల్లూరి సులోచనాదేవి , శ్రీకృష్ణకాంత్ , అల్లు లక్ష్మణరావు , కృష్ణమూర్తి , కాకొల్లు జగపతి , వెంకటేశ్వరరావు , కోగంటి పూర్ణచంద్ర ప్రసాద్ తదితరులు కలిశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నివాసాల మధ్య ఉన్న ఖాళీ స్థలంలో ఎయిర్ టెల్ సెల్ టవర్ ను ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు . ఈ టవర్ నిర్మాణం వల్ల పరిసర ప్రాంతాల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారన్నారు . రేడియేషన్ వంటి సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలున్నాయని, ఈ నిర్మాణాన్ని నిలిపివేయించడంతో పాటు సెల్ టవర్ ఏర్పాటుకు అనుమతులను నిరాకరించేలా చూడాలని కోరారు . జిల్లా కలెక్టర్ , గుడివాడ ఆర్డీవో , మున్సిపల్ కమిషనర్ , గుడివాడ డీఎస్పీ తదితరులకు వినతిపత్రాలను కూడా పంపామని చెప్పారు . అనంతరం మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ గతంలో నివాస ప్రాంతాల మధ్య సెల్ టవర్ ను నిర్మించాలంటే ఆ ప్రాంతంలోని ప్రజల అనుమతులు తప్పనిసరయ్యేవని చెప్పారు . ఎవరైనా అభ్యంతరం చెబితే టవర్ నిర్మాణాన్ని నిలిపివేయడం జరిగేదన్నారు . ఇటువంటి అనేక కేసులు హైకోర్టు దృష్టికి రావడంతో ఒక కమిటీని ఏర్పాటు చేసి సెల్ టవర్ల నిర్మాణం వల్ల ఎదురయ్యే సమస్యలపై సర్వే చేయించడం జరిగిందన్నారు . ఆ తర్వాత ప్రజలిచ్చే అనుమతుల నిబంధనను తొలగించారన్నారు . సెల్ ఫోన్ టవర్ల నిర్మాణానికి సంబంధించి ఫ్రీక్వెన్సీని బట్టి ఎన్ని నిర్మించాలో కేంద్ర ప్రభుత్వమే లైసెన్స్ లను జారీ చేస్తుందన్నారు . స్థానికంగా ఉండే మున్సిపాలిటీలు మాత్రం ఇంటి ప్లాన్ కు ఏ విధంగా అనుమతులిస్తారో అదే విధంగా టవర్ నిర్మాణానికి కూడా అనుమతులివ్వడం జరుగుతుందన్నారు . ఇంటిపై నిర్మించే టవర్లకు సంబంధించి స్లాబ్ గట్టిదనాన్ని బట్టి , ఖాళీ స్థలంలో నిర్మిస్తుంటే ఎంత లోతులో ఏర్పాటు చేయాలి , ప్రకృతి వైపరీత్యాల వల్ల ఇబ్బందులు ఎదురుకాకుండా అనుమతులు ఇస్తారన్నారు . సెల్ టవర్ నిర్మాణాలను నిరాకరించే పరిస్థితి లేదని చెప్పారు . సెల్ టవర్ వల్ల పరిసర ప్రాంతాల్లోని వారికి రేడియేషన్ సమస్యలు ఉండవన్నారు . నిత్యం జేబులో పెట్టుకునే ఫోన్ వల్లే ఎక్కువగా రేడియేషన్ సమస్యలు వస్తుంటాయని మంత్రి కొడాలి నాని ధైర్యం చెప్పారు . ఈ కార్యక్రమంలో స్థానికులు ఎం మురళీకృష్ణ , పొట్లూరి ప్రభుకుమార్ , పోతూరి నాగస్వాతి , హేమచంద్రరావు , పొట్లూరి నాగస్వరాజ్యలక్ష్మి , తులసీరత్నం , బీ రాము , పీజీ కిరణ్ , బీ సుకన్య , టీ మల్లేశ్వరి , పీవి సత్యనారాయణ , ఏఎస్వీ ప్రసాద్ , ఎన్ రాజ్యం , వై సుజాత , బీ జెస్సీ , ఎం సంధ్య , వీ బాలవెంకటేశ్వరరావు , ఎం ప్రవీణ , కే సురేష్ , కే దుర్గారావు , సీహెచ్ అమ్ములు , అల్లు పార్వతి తదితరులు పార్వతి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి వారి కల్యాణ వేడుకలు

**కారంపూడి, ప్రజాపాలన** : మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో శ్రీమ ద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్ర మాన్ని కారంపూడి తాహసిల్దార్ జె ప్రసాదరావు ఆర్ ఐ కీర్తి స్రవంతి ఒప్పిచర్ల 1 విఆర్వో కోటేశ్వరరావు ఒప్పిచర్ల 2 విఆర్వో రామారావు ఆలయ పూజారులు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఈ కళ్యాణ వేడుకలు నిర్వహించారు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున స్వామివారి కల్యాణ వేడుకలు కోడ్ పరిధి వరకు మాత్రమే నిర్వహిస్తు న్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు









# కోట అనూష కుటుంబానికి ప్రభుత్వం అండ

## సంఘటన జరిగిన మరుసటి రోజునే 10 లక్షల ఆర్థిక సహాయం నేరుగా బాధిత కుటుంబ అకౌంట్ లోకి డిపాసిట్ చేసిన ప్రభుత్వం





**నరసరావుపేట, ప్రజాపాలన** : నేడు ప్రభుత్వం అందజేసిన ప్రొసీడింగ్ కాపీ ని బాధిత కుటుంబానికి అందజేసిన నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు ,ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ రావు , నరసరావుపేట ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ,సత్తెనపల్లి ఎమ్మెల్యే అంబటి రాంబాబు . ప్రభుత్వం, సీఎం జగన్మోహన్ రెడ్డి తక్షణమే స్పందించి మాకు అండగా నిలిచారు వారికి కృతజ్ఞతలు.– వనజాక్షి (అనూష తల్లి) కృష్ణవేణి కళాశాల నిర్లక్ష్యం నా బిడ్డను బలితీసుకుంది, కళాశాలపై కఠిన చర్యలు తీసుకోవాలి, హంతకునికి కఠిన శిక్ష విధించాలి.– ప్రభాకర్ (అనూష తండ్రి). 24 న సంఘటన జరిగితే 25న ఆర్థిక సహాయం అందజేసి బాధితులకు అండగా నిలిచాం.మేము ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తాం. నిందితునికి కఠిన శిక్ష పడేలా అన్ని రకాలుగా బాధిత కుటుంబానికి సహాయం చేస్తాం. వేణు మాధవ్ కు ఉద్యోగం, నరసరావుపేట లో ఇంటి స్థలం వీరికి త్వరలోనే అందజేస్తాం. డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ,ఎమ్మెల్యే, నరసరావుపేట. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలనే సీఎం గారు దిశ చట్టానికి రూపకల్పన చేశారు .త్వరలోనే చట్టాన్నీ కార్యరూపం దాల్చి బాధితులకు న్యాయం చేస్తాం.ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు . బాధిత కుటుంబానికి భరోసా ఇస్తున్నా. ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా ఆదుకుంటాం అంబటి రాంబాబు ,ఎమ్మెల్యే, సత్తెనపల్లి.

# హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ వ్యవసాయ రుణాల పేరుతో భారీ మోసం

- లోన్ ఇప్పిస్తామని లక్షలు దండుకున్న కేటుగాళ్లు
- మాయమాటలు చెప్తూ మూడునెలలుగా మోసం
- ఆస్తిపత్రాలు తీసుకుని తిరిగివ్వకుండా, మరింత డబ్బివ్వాలంటూ వేధిస్తున్న వైనం
- కృష్ణలంక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు.. పరారీలో నిందితులు

**విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి:** నగరంలో ఓ కొత్త తరహా మోసం వెలుగుచూసింది. ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేయాలనకున్న ఓ యువ రైతును వైట్ కాలర్ నేరగాళ్లు నిలువునా మోసం చేశారు. ఓ ప్రతిష్టాత్మక బ్యాంకు నుండి వ్యవసాయ రుణం మంజూరు చేయిస్తామంటూ నమ్మబలికి లక్షలు దండుకున్నారు. లోన్ ప్రాసెసింగ్ ఫీజులు, స్టాంప్ డ్యూటీలు, ఇన్స్యూరెన్స్ ఛార్జీలలో పాటు, కమీషన్ల పేరుతో దాదాపు ఐదు లక్షల రూపాయలకు కుచ్చుటోపీ పెట్టారు. రుణ మంజూరు పేరిట నెలల తరబడి నాటకాలాడుతూ వచ్చిన మోసగాళ్లు.. నాకు మీ లోన్ వద్దు మహాప్రభో.. నేనిచ్చిన డబ్బులు, ఆస్తిపత్రాలు నాకు తిరిగిచ్చేయండని లబోదిబోమన్న బాధితుడికి చుక్కలు చూపిస్తున్నారు. నీ లోన్ హోల్డ్ లో ఉంది.. ఇప్పుడు వద్దంటే నువ్విచ్చిన డబ్బు ఒక్క రూపాయి కూడా వెనక్కురాదు.. నీ ఆస్తిపత్రాలు నీకివ్వాలంటే మరో రెండు లక్షలివ్వాలంటూ వేధింపులకు దిగారు.

**వివరాల్లోకి వెళితే..**

సురేష్ కుమార్ అనే యువ రైతు తనకున్న భూమిలో అత్యాధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేయాలని నిర్ణయించుకున్నాడు. సురేష్ అంకితభావం, వ్యవసాయం పట్ల అతనికున్న ప్రేమను గుర్తించిన కొందరు రైతులు తమ భూములను సైతం సురేష్ కి కౌలుకిచ్చారు. ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేసి, ఆదర్శ రైతుగా నిలవాలనుకున్న సురేష్.. అందుకు అవసరమైన పెట్టుబడి కోసం బ్యాంకు నుండి లోన్ తీసుకోవాలనుకున్నాడు. వ్యవసాయ రుణం కోసం ప్రయత్నిస్తున్న సురేష్ ను హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ప్రతినిధులమంటూ కొందరు వ్యక్తులు సంప్రదించారు. యువ వ్యవసాయదారులను ప్రోత్సహించడానికి తమ బ్యాంకు ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందని, సదరు స్పెషల్ లోన్ ప్రోగ్రాంలో భాగంగా అతి తక్కువ వడ్డీకి రుణాలిస్తున్నామని నమ్మబలికారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు నుండి లోన్ మంజూరయితే అంతకన్నా కావలసిందేముందన్న సురేష్ కుమార్.. నాలుగు కోట్ల రూపాయల వ్యవసాయ రుణానికి దరఖాస్తు చేశాడు. లోన్ ప్రాసెసింగ్ ఫీజులు, స్టాంప్ డ్యూటీలు, ఫార్మాలిటీల పేరుతో ఐదు లక్షల రూపాయలు దండుకున్న మోసగాళ్లు.. ఆస్తుల పరిశీలన, హామీదారుల నుండి సంతకాలు తీసుకోవడం తదితర కార్యక్రమాలతో కొద్దిరోజులు హడావుడి చేశారు. దాదాపు మూడు నెలల అనంతరం మీకు కోటి రూపాయల లోన్ మాత్రమే మంజూరయ్యింది.. అంతకంటే ఎక్కువ మొత్తం కావాలంటే ఐదు శాతం ఫార్మాలిటీ ఇవ్వాల్సివుంటుందని చెప్పుకొచ్చారు. కోటి రూపాయలే కావాలనుకుంటే తెల్లకాగితంపై సంతకం చేసివ్వాలని ఒత్తిడి చేశారు. దీంతో అనుమానించిన సురేష్ కుమార్.. నాకు లోన్ అవసరం లేదు.. నేనిచ్చిన డబ్బులు, నా ఆస్తిపత్రాలు తిరిగిచ్చేయండని తేల్చిచెప్పాడు. కథ అడ్డం తిరగటంతో లోన్ వద్దంటే కట్టిన డబ్బులో ఒక్క రూపాయి కూడా తిరిగిరాదని, ఆస్తిపత్రాలు తిరిగివ్వాలంటే రూ. 2 లక్షలు చెల్లించాల్సివుంటుందని మోసగాళ్లు బెదిరింపులకు దిగారు. తన అప్లికేషన్ గురించి తెలుసుకునేందుకు బందరురోడ్డులోని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుకు వెళ్లిన సురేష్ కుమార్.. అక్కడి సిబ్బంది చెప్పిన సమాధానంతో షాక్ కి గురయ్యాడు. మీరు చెప్తున్న అగ్రికల్చర్ లోన్ విభాగం వాళ్ళెవ్వరూ ఇక్కడ లేరని బ్యాంకు సిబ్బంది వివరంగా చెప్పడంతో, మోసపోయినట్లు గ్రహించిన సురేష్ కుమార్ తనకు న్యాయం చేయాలంటూ పోలీసులను ఆశ్రయించాడు. అగ్రికల్చర్ లోన్ పేరుతో సురేష్ కుమార్ కు మస్కా కొట్టిన మోసగాళ్ల వలలో మరింత మంది చిక్కుకుని నిలువుదోపిడీకి గురయినట్లు సమాచారం. లోన్ ప్రాసెసింగ్ పేరుతో దొరికినంత దోచుకోవడం.. దరఖాస్తుదారుడికి విసుగొచ్చి వదిలేసేంత వరకు తిప్పించుకోవడంలో సదరు కేటుగాళ్ల ముఠా ఆరితేరినట్లుగా తెలుస్తోంది.

**కేసు నమోదు.. పరారీలో నిందితులు**

బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు కృష్ణలంక పోలీసులు వెల్లడించారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు అగ్రి లోన్స్ విభాగానికి చెందిన శ్రీనివాస చక్రవర్తి, సుధాకర్ లతో పాటు మరో నలుగురిపై కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. మోసం వెలుగులోకి రావడంతో కేసు నుండి బయటపడేందుకు సామ దాన బేధ దండోపాయాలను ఉపయోగిస్తున్న నిందితులు.. పోలీసులకు చిక్కకుండా పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది.

# తిరుపతిలో బాలుడు కిడ్నాప్

(మొదటిపేజీ తరువాయి)

వెలుగు చూసింది. చత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన ఓ కుటుంబం శ్రీవారిని దర్శించుకోవడానికి తిరుపతికి వచ్చింది. అయితే వారు కొంతసేపు అలిపిరి బస్టాండు వద్ద ఉన్నారు. ఈ సమయంలో బాలుడు కనిపంచకుండా పోయాడు. తమ కొడుకు కనిపించకపోవడంతో వారు అక్కడంతా వెతికారు. చివరికి పోలీసులకు ఫిర్యాదు చేశారు.అక్కడ ఉన్న సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలించారు. బస్టాండు వద్ద వీరు ఉన్నప్పుడు వీరి పక్కన మరో వ్యక్తి పేపర్ చదువుతున్నట్లు సీసీ కెమెరాల్లో రికార్డు అయింది. పేపర్ చదువుతున్న వ్యక్తే బాలుడిని తీసుకుని వెళుతున్నట్లు సీసీ కెమెరాలో కనిపించింది. గత నెల 27న బాలాజీ లింకు బస్టాండు నుంచి బాలుడిని గుర్తుతెలియని వ్యక్తి కిడ్నాప్ చేసినట్లు సీసీ రికార్టులో నమోదయింది. బాలుడి ఆచూకీ కోసం మూడు ప్రత్యేక బృందాలతో అలిపిరి పోలీసులు గాలింపు చేపట్టారు.

# విజయసాయిరెడ్డి వ్యాఖ్యలపై గంటా స్పందన

(మొదటిపేజీ తరువాయి)

బుధవారం వైకాపాలో చేరారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.. జగన్ పాలన చూసి చాలా మంది వైకాపాలో చేరుతున్నారన్నారు. గంటా శ్రీనివాసరావు కొన్ని ప్రతిపాదనలు పంపారని.. జగన్ ఆమోదం తర్వాత పార్టీలోకి ఆయన వచ్చే అవకాశముందని చెప్పారు. విజయసాయిరెడ్డి వ్యాఖ్యల నేపథ్యంలో తాజాగా గంటా స్పందించారు.

# నామినేషన్ల ఉపసంహారణను వీడియో తీసి..

# పుటేజీలను ఎన్నికల రికార్డుగా భద్రపర్చాలి : ఎస్ఇసి

(మొదటిపేజీ తరువాయి)

ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో ఈ ఉత్తర్వులు ఇస్తున్నట్లు ఎస్ఇసి పేర్కొన్నారు. 12 పంచాయతీలకు నోటిఫికేషన్ జారీ నామినేషన్లు దాఖలు కాకుండా, సాంకేతిక కారణాలతో ఎన్నికలు నిలిచిపోయిన 12 గ్రామ పంచాయతీలు, 725 వార్డులకు కొత్త నోటిఫికేషన్‌ను బుధవారం ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఈ నెల 4న ఎన్నికల ఓటర్ల జాబితా విడుదల చేస్తారు. 6వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు వేసేందుకు గడువుగా ప్రకటించారు. 7న నామినేషన్ల పరిశీలన, 8 సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లపై ఫిర్యాదుల స్వీకరణ ఉంటుంది. 15న పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయని ఎస్ఇసి పేర్కొంది.

# అపోలో ఫార్మసీని ప్రారంభించిన మండల అధికారులు



**కారంపూడి, ప్రజాపాలన** : పట్టణంలో బస్టాండ్ సెంటర్లో ఈరోజు అపోలో ఫార్మసీ ఓపెన్ చేసిన పట్టణ అధికారులు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కారంపూడి ఎస్ఐ గల్లా రవికృష్ణ ఎంపీడీఓ బాలు నాయక్ కారంపూడి తహసీల్దార్ జె ప్రసాదరావు ఆర్ ఐ స్రవంతి ప్రారంభించారు ముందుగా అపోలో ఫార్మసీ షాపు రిబ్బన్ కట్ చేసి ఓపెనింగ్ చేశారు అనంతరం ఫార్మసీ సిబ్బంది పూజలు నిర్వహించి కార్యక్రమానికి వచ్చిన అతిథిలను సన్మానించారు ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


## పూలే - అంబేద్కర్ రాజ్యాధికార సమితి (PARS)

అంబేద్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(An Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

**ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి**

బహుజన మిత్రులారా !
జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా. బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నాం. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాకులు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, పూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించు కుంటూ చేయి చేయి కలిపి సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాలలో ఏ ఒక్కటి నచ్చినా www.ambedkarrajaneethi.com వెబ్‌సైట్ ద్వారా మీ కుటుంబ సభ్యులందరు మెంబర్స్‌గా చేరండి. సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే సాధించుకొవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

**కనీసం ఏడు (7) కులాల నుండి 21 మంది ప్రతినిధులతో ప్రతి కమిటీ నిర్మాణం జరుగును.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయి కమిటీలలో చేరాలని అసక్తి ఉన్నవారు

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సంప్రదించగలరు.**

రాష్ట్ర కన్వీనర్ డా॥ ప్రత్యూష సుబ్బారావు 9030644440
కోశాధికారి గురజాల శ్రీనివాసరావు 9441503772

కో॥ కన్వీనర్స్ అడ్మినిస్ట్రేషన్
అమిరిశెట్టి రమాదేవి 9494153247
గుంజి నరసింహా రావు 7995914086
నన్ని అప్పారావు 9440137451
డా॥ తమనం విజయ కుమార్ 6301825948

కో॥ కన్వీనర్స్
వేల్పుల విజయ్‌కుమార్ 8106588099
అనుశ్చంద్ర ప్రసాద్ 7989747376
పి.ఆర్.నాయక్ 6301413464
బత్తుల రమణయ్య 7013098631
ఎస్.పి. పుల్లన్న 9398286877
యం. కమలాకర్ రావు 9393921011
గుడిమల్లం గిరిధర్ 9701424945
పొట్లూరి దేవి 9394668555
సొంటి నాగరాజు 9959488555
యం.డి. సలీమా 9705298059

Central Working Committee Members :
జె.బి. రాజు బహుజన IIS-vrs కె.ఎల్.ఎస్. అల్‌మెన్ రాజు శూద్ర చింతపల్లి గురుప్రసాద్
నేషనల్ కన్వీనర్ డా॥ కె. శివభాగ్యారావు బహుజన IRS-vrs

అంబేడ్కర్ టి.వి. డైరెక్టర్స్
డా॥ గూడూరు సీతామహాలక్ష్మి 8008840506
డా॥ పి. పరమ శివన్ 9440077239
వేల్పుల జెస్సీడేవి
డా॥ ఎం. వెంకటేశ్వరరావు
పి. పార్వతి
అల్లాడి పున్నారావు
పి.యం. రాజు
అమిరిశెట్టి శ్రీధర్
పి. వెంకటలక్ష్మి
ఎసస్. సంధ్య

జై భీమ్ జై పూలే జై భారత్

ప్రజాపాలన
సంపాదకీయం
గురువారం 4 మార్చి 2021

# బెంగాల్ దిశా నిర్దేశం చేస్తుందా?

'పశ్చిమ బెంగాల్‌లో అధికారంలోకి వస్తే ఆ రాష్ట్రాన్ని గుజరాత్ మాదిరి అభివృద్ధి చెందిన రాష్ట్రంగా మారుస్తాం' అని కొందరు భారతీయ జనతా పార్టీ నేతలు అలవోకగా అంటున్నారు కానీ తాము చిత్తశుద్ధితో ఆ మాట అనడం లేదని వారికే బాగా తెలుసు. మోదీ సర్కార్ నియమించిన 15వ ఆర్థిక సంఘం నివేదిక ఇలా ప్రచారం చేసే వారి వాదనలను పటాపంచలు చేసింది. దేశమంతా ఆత్మనిర్భర్ గురించి మాట్లాడుతున్న ఈ రోజుల్లో తన స్వంత వనరులపై ఆధారపడే విషయంలో గుజరాత్, హర్యానా కంటే వెనుకబడి ఉన్నది! 'ఆయుష్మాన్ భవ' గొప్ప కార్యక్రమమే కావచ్చు కాని అనేక కీలక ఆరోగ్య సూచికల విషయంలో గుజరాత్, జాతీయ సగటు కంటే తక్కువ పనితీరు ప్రదర్శిస్తోంది. స్థూల దేశీయోత్పత్తిలో గుజరాత్ ఆరోగ్య రంగంపై ఖర్చుపెడుతున్న 0.7 శాతం దేశ సగటు కంటే తక్కువ. కొవిడ్ వాక్సిన్ తమ మూలంగానే లభించిందని గొప్పలు చెప్పుకుంటున్న నేపథ్యంలో వివిధ జబ్బులకు లభించే టీకా కార్యక్రమం కూడా గుజరాత్‌లో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఎంతో పేలవంగా జరుగుతోంది. ఈ విషయంలో 28 రాష్ట్రాల్లో అది 26వ స్థానంలో ఉన్నది. ప్రభుత్వం వ్యాపారం చేయడానికి వీలులేదని, నష్టాల బారిన పడ్డ ప్రభుత్వ రంగసంస్థల్ని ప్రైవేటీకరిస్తామని నేతలు చెబుతున్న నేపథ్యంలో గుజరాత్ లో రాష్ట్ర రవాణా సంస్థ 2011 నుంచి తీవ్ర నష్టాల్లో ఉన్నది. 2014%--%-15 నాటికే దీని నష్టం 2,722 కోట్లు. అంతేకాదు, గుజరాత్‌లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ రంగసంస్థల్లో 15 సంస్థలు వేల కోట్ల నష్టాల్ని చూపాయి. 10 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రభుత్వం 2019 నాటికి లక్షకోట్లకు పైగా పెట్టుబడులు పెట్టింది. ప్రభుత్వం వ్యాపారం చేయనక్కర్లేదు అన్నది సిద్ధాంతమైతే వీటన్నిటినీ ఎందుకు అమ్మడం లేదు? అనేక విద్యాసూచికల్లో కూడా గుజరాత్ వెనుకబడి ఉన్నదని కూడా ఆర్థిక సంఘం స్పష్టం చేసింది. 'బేటీపడావో, బేటీ బచావో' అద్భుతంగా విజయవంతం అవుతున్నదని ఊదరగొడుతున్న రీత్యా గుజరాత్ వైపు చూస్తే అన్ని స్థాయిల్లో బాలుర నమోదుతో పోలిస్తే బాలిక నమోదు శాతం జాతీయ సగటు కంటే ఎంతో తక్కువ. ప్రాథమిక స్థాయి, సెకండరీ స్థాయి, హైస్కూలు స్థాయిలో స్కూలు మానేసే పిల్లల సగటు గుజరాత్‌లోనే ఎక్కువ. హైస్కూలు స్థాయిలోనే 24.1 శాతం పిల్లలు మధ్యలోనే చదువు మానేస్తున్నారు. దేశానికి నూతన విద్యావిధానాన్ని ప్రసాదించామని చెప్పుకునే మహా నేత స్వంత రాష్ట్రంలో పరిస్థితి ఇది. ఇక్కడ స్థూల దేశీయోత్పత్తిలో విద్యారంగంపై కేవలం 1.7 శాతం మాత్రమే ఖర్చు పెడుతున్నారు.

స్థానిక సంస్థల వికేంద్రీకరణ విషయంలో ప్రధానమంత్రి స్వంత రాష్ట్రం దేశానికి మార్గదర్శకంగా నిలిచిందా? లేదు. రాజ్యాంగం నిర్దేశించిన 29 విధుల్లో 10 విధుల్ని గుజరాత్‌లో ఇంకా స్థానిక సంస్థలకు అప్పజెప్పలేదు. 2015లో గుజరాత్ ప్రభుత్వం నియమించిన ఆఖరి రాష్ట్ర ఆర్థిక సంఘం తన నియామకం తర్వాత నాలుగేళ్లకు నివేదిక సమర్పించింది. దాని కార్యాచరణ నివేదికను ఇంతవరకు అసెంబ్లీలో ప్రవేశపెట్టలేదు. గ్రీన్ ఎనర్జీ గురించి, ఎలెక్ట్రిక్ వాహనాల గురించి జాతీయ స్థాయిలో మాట్లాడతారు కాని గుజరాత్‌లో అహ్మదాబాద్‌తో సహా నాలుగు ప్రధాన నగరాలు అత్యంత కాలుష్య భరితంగా ఉన్నాయని కూడా ఫైనాన్స్ కమిషన్ తేల్చింది.

మరి పశ్చిమ బెంగాల్‌లో అధికారంలోకి వస్తే బెంగాల్ ను గుజరాత్ చేస్తామన్న బీజేపీ వాదనలో ఏమైనా పస ఉన్నదా? ప్రపంచంలో అతి పెద్ద క్రికెట్ స్టేడియం కట్టుకుని ప్రధాని పేరు పెట్టుకున్నామని మాత్రమే చెబితే సరిపోతుందా? పశ్చిమ బెంగాల్‌లో కూడా గుజరాత్‌లో లోగా పలు అంశాల్లో వెనుకబడి ఉండవచ్చు కాని ఏ అభివృద్ధి చెందిన రాష్ట్రానికీ తీసి పోకుండా అక్కడ 76.3 శాతం అక్షరాస్యతా రేటు ఉన్నది. 94.6 శాతం మందికి సురక్షితమైన త్రాగు నీరు లభిస్తోంది. 74.9 శాతమందికి శౌచాలయాలు ఉన్నాయి. గుజరాత్ కంటే మెరుగ్గా ఆరోగ్యంపై 5.4 శాతం ఖర్చుపెడుతోంది. రాజ్యాంగం నిర్దేశించిన 29 విధుల్లో 28 విధులను అక్కడ పంచాయతీ రాజ్ సంస్థలకు పంపిణీ చేసిన రీత్యా గుజరాత్ కంటే బాగా వికేంద్రీకరణ జరిగిందని అర్థమవుతుంది. జాతీయ ప్రజా విత్త విధాన సంస్థ (ఎన్ఐపిఎఫ్‌పి) విశ్లేషణ ప్రకారం 2016%--%-17లో రాష్ట్ర స్వంత పన్ను వనరులనుంచి రూ, 900 కోట్లు పంపిణీ అయ్యాయి. వ్యాపారం సులభతరం చేసిన రాష్ట్రాల్లో పశ్చిమ బెంగాల్ 9వ స్థానంలో ఉన్నది. పన్ను రిటర్నులను సరళం చేసేందుకు ఈ రాష్ట్రంలో ఈ-గవర్నెన్స్ ఎంతో మెరుగ్గా అమలు చేస్తున్నారు. మొత్తం దేశంలోనే జీఎస్టీ క్రింద అత్యధిక రిజిస్ట్రేషన్లు జరిగిన రాష్ట్రం పశ్చిమ బెంగాల్. ఆరోగ్యం, ప్రజాసంక్షేమం, స్వచ్ఛ మైన నీరు, పారిశుద్ధ్యం, చక్కటి పనితీరు, ఆర్థికాభివృద్ధి, పరిశ్రమలు, ఆవిష్కారం, మౌలిక సదుపాయాలు, అసమానతల తగ్గింపు, శాంతి, న్యాయం, బలమైన సంస్థలు మొదలైన ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సహస్రాబ్ది లక్ష్యాల విషయంలో పశ్చిమ బెంగాల్ ఏ విధంగానూ వెనుకబడి పోలేదు. ఈ వివరాలన్నీ 15వ ఆర్థికసంఘం గత నెల క్రితం పార్లమెంట్‌కు సమర్పించిన నివేదికలో ఉన్నవే.

ఎవరూ పెద్దగా లెక్కలోకి పోరని అప్పుడప్పుడూ గుజరాత్ గొప్పతనం గురించి చెబుతుంటారు కాని ఎన్నికల్లో ప్రధానంగా నిజంగా పూర్తిగా అభివృద్ధి గురించి మాట్లాడడానికి బిజెపి నేతలు పెద్దగా ఇష్టపడరు. వాజపేయి హయాంలో ఇలాగే అభివృద్ధి గురించి మాట్లాడాలని 'ఇండియా షైనింగ్ (భారతదేశం వెలిగిపోతోంది)' అని లేజర్ షోలతో ప్రచారం నిర్వహించారు. కాని వాజపేయి స్వంత నియోజకవర్గంలోనే రూ. 45 విలువైన నాసిరకం చీరలకోసం మహిళలు తొక్కిసలాటకు గురై మరణించినప్పుడు ఆ ప్రచారం లోని బూటకత్వం జనానికి అర్థమైపోయింది. బహుశా ఈ విషయం పైకి తెలిసినందువల్లే ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఢిల్లీ స్థాయిలో తాను అభివృద్ధి కాముకుడిని చెప్పుకున్నప్పటికీ రాష్ట్రాల స్థాయిలో ఓట్లను చీల్చేందుకు తమనేతలు విచ్చల విడిగా, విశృంఖలంగా మాట్లాడతున్నా పెద్దగా పట్టించుకోరు. ఓట్లను విభజించే రాజకీయాలు ఆయన కంటే దేశంలో ఎక్కువగా తెలిసిన వారు లేరు కనుక రాష్ట్రాల్లో తన శిష్యగణం వాడే అరాచక పదజాలం గురించి తెలుసుకుని ఆయన లోలోపల సంతోషిస్తూనే ఉండవచ్చు.

అసలు ఒక రాష్ట్రంలోకి విస్తరించడానికి బిజెపి అనుసరిస్తున్న విధానాలేమిటి? అవతలి పార్టీ నుంచి కీలకమైన నేతలెవరో తెలుసుకుని వారిని నయానా, భయానా తమ పార్టీలో చేర్చుకోవడం. ఎమ్మెల్యేలను తమవైపుకు తిప్పుకుని రాజీనామా చేయించి ప్రభుత్వాలను పడగొట్టడం. ప్రత్యర్థులను ఆర్థికంగా బలహీనం చేయడానికి కేంద్రసంస్థలను ఉపయోగించుకోవడం.ఆయా రాష్ట్రాల్లో స్థానికపరిస్థితులకు అనుగుణంగా ఏవిధమైన మత పరమైన భాష వాడాలో నిర్ణయించడం. మత పరంగా ఓట్లను చీల్చేందుకు వ్యూహాల్ని రూపొందించి పకడ్బందీగా అమలు చేయడం ఇవన్నీ బిజెపి అమ్ముల పొదిలో పైకి కనపడే అస్త్రాలు మాత్రమే.

పశ్చిమ బెంగాల్‌లో గత ఆరు సంవత్సరాలుగా బిజెపి ఇవే అస్త్రాలను ప్రయోగిస్తూ తమఓట్ల శాతాన్ని పెంచుకుంటూ పోతోంది. ఈ పెరిగిన ఓట్ల శాతం పూర్తిగా కేంద్రంలో నరేంద్రమోదీ పట్ల ఆకర్షణతో వచ్చినవి అనుకుంటే, లేదా మోదీ అభివృద్ధి నమూనా చూసి లభించాయని అనుకుంటే పొరపాటు మాత్రమే. ఓటర్లను ప్రలోభపెట్ట గల కళ కు లభించిన మార్కులవి. అందుకే సీనియర్ బిజెపి నేత, హిమాచల్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శాంతాకుమార్ బిజెపిలో ఈ పరిణామాల్ని చూసి తన ఆత్మకథలో ఏవగించుకున్నారు. 'నీతీ నిజాయితీలేని మోసపూరిత రాజకీయాలతో ప్రభుత్వాలను మార్చవచ్చు కాని సమాజాన్ని కాదు. స్వామి వివేకానందను పూజిస్తే చాలదు, ఆయన మార్గాన్ని అనుసరించాలి' అని ఆయన అన్నారు. ప్రజాప్రతినిధులను కొనుగోలు చేసుకోవడం, అల్లర్లు సృష్టించడం మొదలైన అకృత్యాలను బిజెపి అవలంబించడం చూసి సిగ్గుపడుతున్నానని ఆయన చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లో అభివృద్ధి ఆధారంగా కన్నా, మత పరంగా ఓట్లను విభజించేందుకే బిజెపి శాయశక్తులా ప్రయత్నిస్తోందని స్పష్టంగా తెలుస్తోంది. బెంగాల్‌ను పాకిస్థాన్‌తో తరచు పోల్చడం, లవ్ జిహాద్, ఆవు మాంసం గురించి మాట్లాడటం మొదలైనవి అందులో భాగమే. మార్క్సిస్టులు మూడు దశాబ్దాలు ఏలిన ఈ నేలలో హిందూ ఓట్లు సంఘటితం అయితేనే బిజెపి విజయం సాధించగలదు. అయితే భారతీయులకు సాంస్కృతిక పునరుజ్జీవనం నేర్పి,సామాజిక దురాచారాలపై పోరాడడం తెలిపిన పశ్చిమ బెంగాల్ ఈ సాంస్కృతిక దాడి నుంచి తట్టుకుంటేనే దేశానికి ఒక దిశా నిర్దేశం ఏర్పడుతుంది.

# కార్పొరేట్ల లబ్ధికే ఫాస్ట్ టాగ్




వాహనాలు, పెట్రోలియం ఉత్పత్తులపై వేస్తున్న పన్నులకు అంతూపంతూ లేకుండా పోతోంది. ఇది చాలదనట్టుగా టోల్‌గేట్‌ల వద్ద ఫాస్ట్‌టాగ్ లేని వాహనాలకు రెట్టింపు రుసుము వసూలు చేయాలంటూ కేంద్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రజలకు ఏ మాత్రం ప్రయోజనం లేని ఫాస్ట్‌టాగ్ విధానం వెనుక కార్పొరేట్ సంస్థలకు మేలుచేసే కుట్ర దాగి వుంది. పైగా ఫాస్ట్‌టాగ్ పేరిట అకౌంట్ల ఎయిర్ టెల్, జియోలతోపాటు వివిధ ప్రైవేటు బ్యాంక్‌లలో ఓపెన్ చేసి వందల రూపాయాలు డిపాజిట్ చేయాల్సి వస్తోంది. 2017 సంవత్సరపు లెక్కల ప్రకారం భారత దేశంలో దాదాపు 25 కోట్లకుపైగా వాహనాలు ఉన్నాయి. ఈ వాహన యజమానులు ఒక్కొక్కరు తమ అకౌంట్లో కనీసం 200 రూపాయలు డిపాజిట్ చేసినా ఆయా బ్యాంక్‌లు, ఎయిర్ టెల్ వంటి సంస్థల వద్ద ఎటువంటి వడ్డీ చెల్లించాల్సిన అవసరం లేని 5060 కోట్ల రూపాయల ప్రజల డబ్బు నిల్వ ఉండిపోతోంది. కొన్ని సంస్థల డిపాజిట్ 500 రూపాయలుగా వసూలు చేసే పక్షంలో ఎంత డబ్బు ఆయా సంస్థలకు ఆయాచితంగా లభిస్తుందో అర్థం చేసుకోవచ్చు. కార్పొరేట్ సంస్థల వేల కోట్ల రూపాయాలు సమకూర్చి పెట్టడంలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం ఫాస్ట్‌టాగ్ విధానాన్ని అమల్లోకి తీసుకు వచ్చింది. ఇంతఖర్చు చేసినా వాహనదారులకు మాత్రం టోల్ గేట్‌ల వద్ద వేచి వుండే పరిస్థితి మెరుగు పడలేదు. టోల్‌గేట్ నిర్వాహకులు నాసిరకం సెన్సార్‌లు వినియోగించడం వల్ల, తరచూ పనిచేయకపోవడంతో పెద్దఎత్తున వేచివుండాల్సి వస్తోంది. పండుగల సమయంలో అయితే గంటల కొద్ది వాహనాలు వరుసలో నిలిచిపోతున్నాయి. జాతీయ రహదారుల అభివృద్ధికి గాను కేంద్రప్రభుత్వం ప్రత్యేకంగా ఇప్పటికే పెట్రోలియం ఉత్పత్తులపై రోడ్ డెవలప్‌మెంట్ సెస్‌ను విధిస్తోంది. ప్రస్తుతం ప్రజలు ప్రతి లీటర్ డీజిల్/పెట్రోల్ ధరలో 7 రూపాయలను జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వానికి చెల్లిస్తున్నాము. ఈ టాక్స్ ద్వారా 2018-19 సంవత్సరంలో 17 వేల కోట్ల రూపాయాలు వసూలు చేసింది. నిబంధనల ప్రకారం ఈ నిధులను రహదారులు అభివృద్ధికి వినియోగించాల్సి వుంది. అయితే ఇందుకు విరుద్ధంగా ఈ నిధులను ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారు!

# 'ఆత్మనిర్భర భారత్' కోవెలగా తిరుపతి

కొవిడ్ దెబ్బకు కుదేలైన దేశ ఆర్థికవ్యవస్థను తిరిగి గాడిన పడేలా చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎంచుకున్న పద్ధతి 'ఆత్మనిర్భర్ భారత్'. ప్రపంచ ఆర్థికవ్యవస్థలో భారత్‌ను కీలక, అగ్రగామి శక్తిగా చేయాలన్నది ఆ పథకం లక్ష్యం. పోటీని తట్టుకుని నిలబడగలిగిన వ్యవస్థలను తయారుచేయాలన్న ఆలోచన దానిలో అంతర్భూతంగా ఉంది. ఆర్థికంగా కోలుకునేందుకు, అభివృద్ధి దిశలో పరుగులు తీసేందుకు అవసరమైన పునాదులు, ప్రాతిపదికలు అన్ని రంగాలలో నిర్మించాలని ప్రధాని మోదీ సంకల్పించారు. ఈ సంకల్ప సాధనకు విద్య, పరిశోధన రంగాల మీద దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఈ వాస్తవాన్ని మోదీ ప్రభుత్వం గుర్తించినట్టుగా కనిపిస్తున్నది. కనుకనే ఇటీవలి కాలంలో వివిధ జాతీయ వేదికల మీద ప్రధానమంత్రి చేస్తున్న ప్రసంగాలన్నింటిలో ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణం వైపు తాము వేస్తున్న అడుగుల గురించిన ప్రస్తావన ఉంది.

విశ్వభారతి విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ సభలో తాము రూపొందించిన నూతన విద్యావిధానం, దేశాన్ని ఆత్మనిర్భర్ భారత్‌గా తీర్చిదిద్దే దిశగా వేసిన తొలి అడుగు అని మోదీ అన్నారు. ఐటి ఇతర రంగాల ప్రముఖులతో నిర్వహించిన సదస్సుల్లో ప్రసంగిస్తూ ఐటి పరిశ్రమ మీద మిగిలిన కొన్ని నియంత్రణలను కూడా ఎత్తివేయనున్నట్లు ఆయన ప్రకటించారు. కొత్త విద్యాపరిశోధక సంస్థల నిర్మాణం జరగాలని, నూతన ఆవిష్కరణలు భారత్ నుంచి ఆశిస్తున్నామని చెప్పారు. మనదేశం ముందంజలో ఉన్న రంగాలలో నాయకత్వాన్ని మరింత బలపరచుకోవాల్సిన అవసరం గురించి కూడా ప్రస్తావించారు. ప్రధాని గుర్తించిన ప్రధాన సమస్యలు- నీటి వినియోగం, వ్యవసాయరంగంలో ఎరువుల అవసరం, ఆరోగ్యం, టెలిమెడిసిన్, నైపుణ్యాల పెంపుదల మొదలైనవి. ప్రభుత్వం ఏర్పాటుచేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్స్, అటల్ ఇన్‌క్యుబేషన్ సెంటర్స్ ద్వారా నైపుణ్యాల పెరుగుదల అవకాశాలను సృష్టిస్తున్నారు. ఈ అవకాశాలు అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు పారిశ్రామిక, వ్యాపారసంస్థలు తమ సామాజిక బాధ్యత నిధులను వీటికి కేటాయిస్తే బాగుంటుందని కూడా ఆయన సూచించారు. అదే సమయంలో అభివృద్ధి చెందిన ప్రధాన నగరాలలోనే కాక, రెండవ, మూడవ స్థాయి నగరాల మీద దృష్టి పెట్టాలని, ఆ నగర ప్రాంతాలలో అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని ప్రధాని కోరారు. నూతన ఆవిష్కరణలు మహానగరాలలో మాత్రమే సాధ్యం అనే ఆలోచన సరైనది కాదన్నారు. ఇటీవల ప్రకటించిన పద్మశ్రీ అవార్డుల జాబితాలో స్థానం సంపాదించిన శ్రీధర్ వెంబు, తమిళనాడులోని గ్రామీణ ప్రాంతంలోకి ఐటి పరిశ్రమను తీసుకువెళ్ళిన విషయాన్ని ప్రస్తావించారు. గ్రామీణ విద్యార్థులలోని టాలెంట్‌ను ఉపయోగించి, దేశాన్ని ముందుకు నడిపించటం సాధ్యమేనని వెంబు టెంకాసిలో స్థాపించిన జోహో కార్పొరేషన్ నిరూపించిన విషయం ప్రధాని గుర్తుచేసుకున్నారు.

కేంద్రప్రభుత్వం త్వరలో ఆవిష్కరించబోయే ఒక నూతన విధానాన్ని కేంద్ర ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి చూచాయగా ప్రస్తావించారు. ఖరగ్‌పూర్ ఐఐటి విద్యార్థులను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో దేశంలో విద్య, పరిశోధనల మీద ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించేందుకు ప్రభుత్వం దగ్గర ఒక ఆలోచన ఉందన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో పది నుంచి పన్నెండు ఎంపిక చేసిన కేంద్రాలలో విద్య, పరిశోధనలను ప్రోత్సాహించి, నూతన అవకాశాలు కల్పించనున్నట్టు ఆయన సూచనాత్మకంగా చెప్పారు. ఈ విషయం తెలుసుకున్నాను. అందరికన్నా ముందుగా ఒక వినూత్న ప్రతిపాదనతో ముందుకు వెళ్ళాల్సిన బాధ్యత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై ఉంది. ఎంపిక చేయనున్న ముఖ్య కేంద్రాలలో ఒక దానిని తమ రాష్ట్రానికి కేటాయించమని కోరటమే కాక, అటువంటి కేంద్రానికి తగిన ప్రదేశాన్ని సూచించటం అవసరం. మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు కేంద్రానికి ప్రతిపాదించదగిన నగరం తిరుపతి.

తిరుపతిలో 60 ఏళ్ళకు పైబడిన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉంది. విద్యకు, పరిశోధనలకు ఆ విశ్వవిద్యాలయం జాతీయస్థాయిలోనే గుర్తింపు పొందింది. ఆ విశ్వవిద్యాలయంతో పాటు తిరుపతిలో పశు వైద్య కళాశాల, వైద్య కళాశాల, ఇంజనీరింగ్ కళాశాలలు పలు దశాబ్దాలుగా ఉన్నాయి. వ్యవసాయం, హోంసైన్స్ రంగాలకు తిరుపతి ఒక ముఖ్య కేంద్రమే.

సంస్కృత విశ్వవిద్యాలయం కలిగిన అతికొద్ది కేంద్రాలలో తిరుపతి ఒకటి. సంస్కృత భాష మీద అంతర్జాతీయంగా ఆసక్తి పెరుగుతున్న కాలమిది. కంప్యూటర్ భాషకు అత్యంత అనువైన భాష సంస్కృతం. సంస్కృత భాషలోని విజ్ఞానశాస్త్రాలన్నీ, నేటి సైంటిస్టులకు అర్థమయ్యే రీతిలో వివరించగలిగిన ఒక వ్యవస్థను తిరుపతిలోని సంస్కృత విశ్వవిద్యాలయం నిర్మించగలదు. నవీన పరిశోధనలకు, సంస్కృత గ్రంథాలలో ప్రస్తావించిన అంశాలకు మధ్య శాస్త్రపరమైన చర్చ, అవగాహన, పరిశోధనలను ప్రోత్సహించటం ద్వారా తిరుపతి ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణ కేంద్రం కాగలదు.

తిరుపతికి 2014 తర్వాత వచ్చిన ఐఐటి, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ రీసెర్చి (ఐఐఎస్ఇఆర్) విద్య, పరిశోధనలకు పెద్దపీట వేస్తున్న జాతీయ సంస్థలు. నేషనల్ అట్మాస్ఫియరిక్ రీసెర్చ్ లాబరేటరీ (ఎన్ఎఆర్ఎల్) తిరుపతిలో ఉంది. ఇవన్నీ పరిశోధనలను ముందుకు నడిపించగలిగిన కేంద్రాలు. ఇక ప్రైవేట్ రంగంలో పలు ఇంజనీరింగ్ కాలేజీలు తిరుపతి చుట్టుపక్కల నడుస్తున్నాయి. రేణిగుంట సమీపంలోని పారిశ్రామికవాడలో అమర్‌రాజా బ్యాటరీస్ వంటి మేలు పరిశ్రమలున్నాయి. దేశంలో విజయవంతమైన ప్రత్యేక పారిశ్రామికవాడల్లో ఒకటి అయిన శ్రీసిటీ కూడా తిరుపతికి మరీ దూరంలో లేదు. అక్కడ కేంద్రప్రభుత్వ ట్రిపుల్ ఐటి ఉంది. దేశంలోని ఏకైక రాకెట్ లాంచింగ్ సెంటర్ శ్రీహరికోటలో ఉంది. పరిశోధకులకు ప్రోత్సాహం లభించే కేంద్రం అది. తిరుపతికి అన్ని హంగులూ ఉన్నాయి. వాతావరణపరంగా, ఆధ్యాత్మికపరంగా దేశంలో ప్రముఖులు ఎవరికైనా ఆహ్వానం పంపగానే రప్పించగలిగిన నగరం తిరుపతి. ఇటువంటి నగరానికి కావాల్సింది అక్కడి సంస్థలన్నింటినీ సంయుక్తపరచగలిగిన ఒక అథారిటీ. ఏ సంస్థకా సంస్థ గిరిగీసుకుని పనిచేయటం కాక, పరిశోధనాపరంగా నైపుణ్యాలను పంచటంలోనూ కలిసికట్టుగా పనిచేయించగలిగిన అథారిటీ ఒకటి అవసరం. నిరంతరం సమాచారం ఇచ్చిపుచ్చుకోవటం, పరిశోధనా సంస్థలకు, స్థానిక పరిశ్రమలకు మధ్య వారధిగా పనిచేయగలిగిన అధికారవ్యవస్థ నొకదాన్ని ఏర్పాటు చేయాలి. తిరుపతి పరిసరాలలోని పరిశ్రమలే కాక, రాష్ట్రంలోని ఇతర పరిశ్రమలు, సంస్థలు, తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) నిధులను తిరుపతి కేంద్రంగా నడిచే సంస్థలకు కేటాయించడం ద్వారా కొత్త పరిశోధనలను ప్రోత్సహించిన వారవుతారు.

తిరుపతిలోని సంగీత కళాశాల సేవలను సైన్స్‌లో వినియోగించుకోవడం అవసరం. సైంటిస్ట్‌ల ఆలోచనలను మరింత ఉన్నత స్థాయికి తీసుకువెళ్ళగలిగిన శక్తి సంగీతానికి ఉంది. ప్రపంచ ప్రఖ్యాత సైంటిస్ట్‌ల్లో అధికశాతం సంగీత అభిమానులే. పరిశోధనల్లో నోబెల్ బహుమతి గ్రహీతలతో నిర్వహించిన సర్వేలో ఆ విజేతలలో అత్యధికులు ఏదో ఒక కళలో ప్రవేశం కలవారని తేలింది. అందులో సంగీతానిది ప్రథమస్థానం. విద్యార్థులకు, పరిశోధనలకు సహాయపడగలిగిన సంగీత వాతావరణం కూడా తిరుపతి అందించగలదు. కేంద్రప్రభుత్వం తప్పకుండా తిరుపతిని పరిగణనలోకి తీసుకుని దానిని పరిశోధక, విద్యాకేంద్రంగా ఉన్నత స్థాయికి తీసుకువెళ్ళాలి. అందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగిన చొరవ తీసుకోవాలి.

## సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

నల్లమోతు శ్రీధర్



**బాపట్ల, ప్రజాపాలన ప్రతినిధి :** తెలుగు రాష్ట్రాల సైబర్ నేరాల అవగాహన నిపుణులు నల్లమోతు శ్రీధర్ విజ్ఞప్తి చేశారు బాపట్ల పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన సైబర్ నేరాలు అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల తగిన అప్రమత్తంగా ఉండాలి. విద్యార్థినీ విద్యార్థులకు దీని మీద అవగాహన కల్పించేందుకు బాపట్ల పాలిటెక్నిక్ కళాశాలలో సైబర్ నేరాలు -అవగాహన అంశంపై జరిగిన ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల సైబర్ నేరాల అవగాహన కర్త నల్లమోతు శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఫేస్బుక్, ట్విట్టర్, వాట్సాప్ లలో నిత్యం అనేక మోసాలు జరుగుతున్నాయని చెప్పారు. దీని మీద అవగాహన లేకపోతే చాలా నష్టపోవాల్సి వస్తుందని వెల్లడించారు. కళాశాల ప్రిన్సిపాల్ ముప్పా లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్



**సత్తనపల్లి, ప్రజా పాలన :** గుంటూరు జిల్లా సత్తెనపల్లికి చెందిన మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో అబ్బూరు మల్లి,టిడిపి రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు, వందనా దేవి కోమటి శ్రీనివాసరావు ఆళ్ల మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పరిశీలకుల ద్వారా వైసిపి బీఫారాలు అందజేత



**చీరాల(ఒంగోలు), ప్రజాపాలన ప్రతినిధి :** చీరాల మున్సిపల్ ఎన్నికల్లో వైసిపి తరపున పోటీ చేసే 33మంది కౌన్సిలర్ అభ్యర్థుల బీఫారాలను ఆ పార్టీ పరిశీలకులు వెంకటరెడ్డి, శేషారెడ్డి నేరుగా మున్సిపల్‌అధికారులకే బుధవారం ఉదయం అందజేశారు.మెజారిటీవార్డులకు ఇటు ఎమ్మెల్యే కరణం బలరాం, అటు నియోజకవర్గ వైసిపిఇంచార్జ్ ఆమంచి.కృష్ణమోహన్ పట్టుబట్టడం, బీఫారాలను వీరిద్దరిలో ఎవరుఇస్తారన్న విషయంలో కూడా,వివాదం నెలకొనడం తదితరపరిణామాలను గమనించిన పార్టీఅధిష్టానం, పరిశీలకులద్వారానే ఈ ప్రక్రియను పూర్తి చేసింది. అభ్యర్థుల ఎంపికకూడా రహస్యంగాసాగింది. మొదటినుంచి పార్టీని అంటిపెట్టుకుని ఉన్నవారికే టిక్కెట్లు లభించాయని సమాచారం. పూర్తి వివరాలు అందాల్సి ఉంది.

## హైపర్ సెన్సిటివ్‌గా చిలకలూరిపేట మున్సిపాలిటీ

డి.ఎస్.పి విజయ భాస్కర రావు



**చిలకలూరిపేట, ప్రజాపాలన ప్రతినిధి :** ఈ నెల 10వ తేదీన మునిసిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నరసరావుపేట డివిజన్ లోని పేట ను హైపర్ సెన్సిటివ్ గా గుర్తించి ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్టు డిఎస్పి విజయ భాస్కర్ రావు తెలిపారు. పట్టణంలో లో మంగళవారం పోలీసు ప్రత్యేక బృందాలు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ పేట పట్టణంలో 38 వార్డులలో 12వ వార్డు అతి సమస్యాత్మకంగా గుర్తించినట్లు తెలిపారు. పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి అల్లర్లు అలజడులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. రౌడీషీటర్లు తదితర సమస్యాత్మకమైన వ్యక్తులను బైండోవర్ చేశామన్నారు. ఓటర్లు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పై నిరంతరం నిఘా ఉంటుందని ఎవరైనా హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రచారంలో అభ్యర్థి , మరో నలుగురు మాత్రమే పాల్గొనాలన్నారు. సభలు, సమావేశాలకు తప్పనిసరిగా పోలీసు వారి అనుమతి తీసుకోవాలని వాహనాల అనుమతి మున్సిపల్ కార్యాలయంలో తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అర్బన్ సీఐ బిలాలుద్దీన్, ఎస్‌ఐలు షఫీ , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

- ఎపిఎం బుదాటి శ్రీనివాసులు
- శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘాల మహిళలకు ధృవీకరణ పత్రాల పంపిణీ





**చీరాల(ఒంగోలు) ప్రజాపాలన ప్రతినిధి :** డైరీ ఉత్పత్తులు,చిరుధాన్యాలు, బిస్కెట్ల తయారీ శిక్షణ కార్యక్రమాన్ని, మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు సద్వినియోగ పరుచుకోవాలని ఎపిఎం బుదాటి శ్రీనివాసులు అన్నారు. ప్రొటెక్ట్ ఎన్.జి.వో సంస్థ నిర్వహణలో, ఒంగోలు నాబార్డు వారి సౌజన్యంతో, వేటపాలెం మండలం లక్ష్మీపురంగ్రామం మోహన్‌రావు కాలనీలో,జరిగిన ఎల్.ఈ.డి.పి శిక్షణా కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా డైరీ ఉత్పత్తులు, చిరుధాన్యాల, బిస్కెట్ల తయారీలో, శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘాల మహిళలకు, దృవీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నాబార్డ్ ఒంగోలు వారి సౌజన్యంతో, ప్రాంతీయ పర్యావరణ అవగాహన అభివృధ్ధి శిక్షణలో కార్యక్రమంలో పాల్గొన్న 30 మంది మహిళలకు, ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎపిఎం బుదాటి శ్రీనివాసులు, దృవీకరణ పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ఎపిఎం మాట్లాడుతూ, చిరుధాన్యాల ఉత్పత్తులకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందన్నారు. వేటపాలెం మండలంలో సుమారు 16,000 లకు పైగా స్వయం సహాయక సంఘాలు ఉన్నాయని, బ్యాంకులో తీసుకున్న అప్పులు సక్రమంగా చెల్లిస్తే, సరైన జీవనోపాధుల ద్వారా మహిళలు కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. చీరాల పిడిసిసి బ్యాంకు మేనేజర్ టి.ఎస్.వాసుదేవ సింగ్ మాట్లాడుతూ, మహిళల ఆర్థిక అభివృద్ధికి, వృత్తి నైపుణ్యత ఎంతో అవసరమని, జాయింట్ లయబిలిటీ గ్రూపు ద్వారా,యూనిట్ల స్థాపనకు కృషి చేయాలన్నారు. ఉమ్మడి ఋణసంఘాల ఆవశ్యకతను గూర్చి తెలిపారు. ట్రైనర్ ఎం మహేశ్వరీ, కార్యవర్గ సభ్యులు ఎం రత్నకు మారి, రిసోర్స్ పర్సన్ భరణి, రిటైర్డ్ సైంటిస్ట్ డాక్టర్ చెంగల్ రావ్, ప్రొటెక్ట్ సంస్థకార్య దర్శి ఎస్.చం ద్రారెడ్డి, కోఆర్డినేటర్ ఎం.శ్రీరామ మూర్తి, వివోఏ సులోచన, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను, వెలికితీయడమే లక్ష్యం

- చీరాల గ్రూప్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజెస్ సీఈవో వలివేటి మురళికృష్ణ
- క్షేత్రస్థాయి పరిశీలన సృజనాత్మకతను వెలికి తీస్తుంది
- సి.ఇ.సి పాలిటెక్నిక్ విద్యార్థుల క్షేత్రస్థాయి సందర్శన




**చీరాల (ఒంగోలు) ప్రజాపాలన ప్రతినిధి :** క్షేత్రస్థాయి పరిశీలన విద్యార్థులలో ఉన్న విజ్ఞానానికి పదునుపెట్టడంతో పాటు, వారిలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీస్తుందని, చీరాల గ్రూప్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజెస్ సీఈవో వలివేటి మురళి కృష్ణ అన్నారు. చీరాల ఇంజినీరింగ్ కళాశాల పాలిటెక్నిక్ విద్యార్థులు, క్షేత్ర స్థాయి సందర్శనకు తెనాలి వెళ్లారని, కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్ తెలిపారు. ప్రిన్సిపాల్ గంగాదర్ మాట్లాడుతూ, రామాపురంలోని చీరాల ఇంజినీరింగ్ కాలేజి, ఎలక్ట్రికల్ విభాగానికి చెందిన పాలిటెక్నిక్ విద్యార్థులు, తెనాలిలోని కుమార్ మోటార్స్ సందర్శించి, వివిధ మిషనులు, వాటి పని తీరును అడిగి తెలుసుకున్నారు. వివిధ యంత్రాల పనితీరును, విద్యార్థులకు ఎలక్ట్రికల్ ప్రొఫెసర్లు మార్గదర్శనం చేసారని, సిఇఓ వలివేటి మురళీ కృష్ణ తెలిపారు. చీరాల ఇంజినీరింగ్ కాలేజి ఆవరణలో, బస్సుకు జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. చీరాల గ్రూప్ ఆఫ్ కాలేజీ సిఇఓ వలివేటి మురళీ కృష్ణ, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ వేణుబాబు, బిటెక్ ఎలక్ట్రికల్ హెచ్ఓడి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## నూజివీడు కళాశాల విద్యార్థుల మధ్య బస్సులో ఘర్షణ



**నూజివీడు, ప్రజాపాలన ప్రతినిధి :** మండలంలో విద్యార్థుల మధ్య మాటా మాటా పెరిగి చివరికి రెండు వర్గాల దాడిగా మారిన వైనం.నూజివీడు మండలం కొత్తూరు తండా,సిద్ధార్థ నగర్ గ్రామాలకు చెందిన విద్యార్థులు నూజివీడు కళాశాలలో చదువుతున్నారు. ఇళ్లకు తిరుగు ప్రయాణమైన సందర్భంలో బస్సులోనే రెండు ఊళ్ళకు చెందిన విద్యార్థుల మధ్య మాటా మాటా పెరిగింది.ఇరు గ్రామాల పెద్దలు సైతం జోక్యం చేసుకొని రాళ్లు కర్రలతో దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో ఇరువర్గాలకు చెందిన ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను నూజివీడు ఏరియా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్న నూజివీడు రూరల్ ఎస్ఐ. ఈ ఘటన పై దర్యాప్తు చేస్తున్నట్లు కానీ తమకి ఏటువంటి ఫిర్యాదు రాలేదని తెలిపారు.

## మంత్రి కొడాలి నానిని సన్మానించిన ఎల్ఐసీ ఏజెంట్స్



**గుడివాడ , మార్చి 8 ప్రజాపాలన ప్రతినిధి :** వృత్తి పన్ను సమస్యను సీఎం జగన్మోహనరెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని రాష్ట్ర పౌరసరఫరాలు , వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు ( నాని ) చెప్పారు . బుధవారం గుడివాడ లింగవరం రోడ్డులోని కే కన్వెన్షన్లో మంత్రి కొడాలి నానిని ఎల్ఐసీ ఏజెంట్స్ యూనియన్ మచిలీపట్నం డివిజన్ లియాఫీ అధ్యక్షుడు రాంబాబు , ఈసీ మెంబర్ కోటేశ్వరరావు , సంయుక్త కార్యదర్శి పీవీఆర్ మోహనరావు , గుడివాడ ఎల్ఐసీ ఏజెంట్స్ యూనియన్ లియాఫి అధ్యక్షుడు పీవీఆర్ ప్రసాద్ , కార్యదర్శి రత్తయ్య , సంయుక్త కార్యదర్శి ఆచారి , ఈసీ మెంబర్లు రాజులపాటి మంగరాజు , పరిశె వెంకటేశ్వరరావు తదితరులు కలిశారు . ఈ సందర్భంగా యూనియన్ మచిలీపట్నం డివిజన్ లియాఫి అధ్యక్షుడు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎఐసీ ఏజెంట్లపై వృత్తి పన్ను భారం మోపిందన్నారు . ఏటా రూ . 2,500 లు చొప్పున ఐదేళ్ళ పాటు రూ . 12,500 లు మొత్తాన్ని ఒకేసారి చెల్లించాలని ఉత్తర్వులు జారీ అయ్యాయన్నారు . దీనివల్ల ఏజెంట్లు ఆందోళన చెందుతున్నారని , ఏటా రూ . 2,500 లు చొప్పున చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు . ఐదేళ్ళ వృత్తి పన్ను భారం మోపకుండా చూడాలని రాంబాబు కోరారు . దీనిపై మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ ఎసీ ఏజెంట్ల వృత్తి పన్ను వినతిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి న్యాయం జరిగేలా చూస్తానని చెప్పారు . జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా , సమాచార శాఖ మంత్రి పేర్ని వెంకట్రామయ్య ( నాని ) ను కూడా కలిసి సమస్యను వివరించాలని మంత్రి కొడాలి నాని సూచించారు

## విద్యార్థుల పట్ల సీఈసీ యాజమాన్యం చూపే శ్రద్ధ ప్రశంసనీయం

- ప్రముఖ నృత్య కళాకారిణి కోకా.విజయలక్ష్మి
- ఇంట్రా మోరల్స్ షటిల్ బాడ్మింటన్ పోటీల విజేతలకు బహుమతుల ప్రధానం



**చీరాల(ఒంగోలు) :** విద్యార్థుల పట్ల సీఈసీ యాజమాన్యం చూపే శ్రద్ధ ప్రశంసనీయమని, విద్యలోనే కాదు,అన్ని రంగాల్లో రాణిస్తామంటూ చీరాల ఇంజనీరింగ్ కళాశాల ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ విద్యార్థులు ఇప్పటికే అనేకసార్లు నిరూపించుకొని, కళాశాల కీర్తిప్రతిష్టలను జాతీయ స్థాయిలో చాటి చెబుతున్నారని, ప్రముఖ నృత్య కళాకారిణి కోకా.విజయలక్ష్మి అన్నారు. సీఈసీ డిప్లమా బాలికలకు పుల్లెల గోపీచంద్ ఇండోర్ క్లబ్ ఆధ్వర్యంలో,ఇంట్రా మోరల్స్ షటిల్ బాడ్మింటన్ పోటీలు జరిగాయి. టోర్నమెంట్లో 24 జట్లు పాల్గొనగా, ప్రథమ బహుమతిని పి.హర్షిత, టి.ధెరిస్సాల జట్టు, ద్వితీయబహుమతిని పి.తేజ, సిహెచ్.బ్యూలా రాణిల జట్టు కైవసం చేసుకుంది. ముఖ్య అతిథిగా ప్రముఖ నృత్య కళాకారిణి విజయలక్ష్మి హాజరై, విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు విద్యార్థినులకు పోటీలు నిర్వహించి వారిని క్రీడల్లో రాణించేలా ప్రోత్సహిస్తున్నందుకు, కళాశాల యాజమాన్యాన్ని ఆమె అభినందించారు. చీరాల గ్రూప్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజెస్ సీఈవో వలివేటి మురళికృష్ణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.గంగాధర్, డిప్లమోకళాశాల ప్రిన్సిపల్ వై.వేణుబాబు, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కృష్ణబాబు, పి.డి.శ్రీని వాసరావు లు విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు,అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





## మైనార్టీలకు అండగా జగనన్న

టీడీపీ నుంచి వైసీపీలోకి భారీ చేరికలు



**విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి :** జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషాంగా ఉన్నారని దేవదాయ శాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు.అందుకే వైసీపీ పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది అని అన్నారు . తాజాగా పశ్చిమ నియోజకవర్గంలో 54వ డివిజన్ అభ్యర్థి అబ్దుల్ అకీబ్ అర్షద్ అధ్వర్యంలో టిడిపి పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వక్ఫ్ బోర్డు సభ్యులు షేక్ ఆహ్మద్ ఇబ్రహిం షేక్ మస్తాన్ మరియు కాసీమ్, వల్లి, నాజీర్, ఎస్‌కె. అలీ, సిద్దిఖ్, నాయిమ్, షేక్ బాజీ దాదాపు 100 మంది కార్యకర్తలు మంత్రి వెలంపల్లి సమక్షంలో వైసీపీలో చేరారు.బుధవారం బ్రహ్మణ వీధిలోని దేవదాయ ధర్మధాయ శాఖ మంత్రి కార్యాలయంలో గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ సమక్షంలో 39 వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి గుడివాడ రాఘువా నరేంద్ర ఆధ్వర్యంలో పలువురు మహిళాలు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## రాష్ట్ర బంద్‌ని జయప్రదం చెయ్యండి వామపక్షాల వెల్లడి



**కారంపూడి, ప్రజాపాలన ప్రతినిధి :** పట్టణం లో ఐదో తారీకు జరిగే రాష్ట్రవ్యాప్త బంద్ ను జయప్రదం చేయాలని కారంపూడి లోని సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వామపక్ష నాయకులు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ముందుకు వెళ్తున్నామని విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ ఐదో తారీకు జరిగే రాష్ట్రవ్యాప్త వామపక్షాల ఆధ్వర్యంలో బంద్ నిర్వహిస్తున్నామని ఇ బంద్ లో అన్ని కార్మిక సంఘాలు మరియు రైతు సంఘాలు ఉద్యోగ సంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి. కారంపూడి మండల కార్యదర్శి షేక్ సైదా పట్టణ కార్యదర్శి సూర్య హనుమంతరావు కారంపూడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు గమిడి నాగరాజు సిపిఐ ఎంఎల్ నాయకురాలు పద్మక్క సుభాని నాగ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# కేసీఆర్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడుదాం!

## -తెలంగాణ రాష్ట్రానికి న్యాయం ప్రొ కోదండరామ్ తోనే సాధ్యం
## -టీజేఎస్, టీపీటీఎఫ్, టీడీపీ, న్యూడెమోక్రసీ, పీడీఎస్‌యు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, గుండాల, మార్చి 03, ప్రజా పాలన ప్రతినిధి :మార్చి 14 న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో టీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి ని పట్టభద్రులు ఓటుతో తిరస్కరించి కేసీఆర్ అరాచక, నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని టీపీటీఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎన్ పూర్ణచంద్రరావు, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు, టీడీపీ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, గుండాల ఎంపీటీసీ ఎస్కే సంధాని, సీపీఐఎం(ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు, గుండాల ఎంపీపీ ముక్తి సత్యం, పీడీఎస్ యు రాష్ట్ర నాయకులు కాంపాటి పృథ్వి అన్నారు. ఈ విషయమై బుధవారం మండల కేంద్రంలోని విద్యా సంస్థలలో ఉన్న పట్టభద్రులను కలిసి ప్రొఫెసర్ కోదండరామ్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. నీళ్లు నిధులు నియామకాల కై సాధించుకున్న తెలంగాణలో మీరు అధికారంలోకి వచ్చిన కేసిఆర్ ప్రభుత్వం నిధులు స్వాహా చేయడమే గాని నియామకాలపై దృష్టి పెట్టకుండా తెలంగాణ బిడ్డలకు తీరని అన్యాయం చేస్తోందని ఆరోపించారు. ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తూ నిరంకుశ పాలన కొనసాగిస్తుందని, గడిచిన ఆరున్నర ఏండ్లలలో రాష్ట్రాన్ని అప్పుల కూపంలోకి నెట్టివేసిందన్నారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా నాయకులు నాగాచారి, మండల అధ్యక్షులు



పొలెబొయిన కాంతారావు, టీజేఎస్ మండల బాధ్యులు గొళ్ళపల్లి రమేష్, న్యూడెమోక్రసీ నాయకులు గడ్డం లాలయ్య, లాలు, ఈసం క్రిష్ణ, కొమరం ప్రశాంత్ కుమార్, గుండాల ఉప సర్పంచ్ మానాల ఉపెందర్, టీడీపీ మండల నాయకులు ఇల్లందుల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం పురస్కరించుకొని ర్యాలీ

జన్నారం మార్చ్ 3 ప్రజా పాలన ప్రతినిధి :ప్రపంచ వన్యప్రాణి దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జన్నారం డివిజన్ ఫారెస్ట్ అధికారులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్ డి ఓ మాధవరావు మాట్లాడుతూ వన్యప్రాణులను సౌ రక్షించాలని అన్ని ప్రాణుల పట్ల ప్రేమ దయ చూపాలన్నారు. ఈ ర్యాలీ లో ఎఫ్ ఆర్ ఓ వెంకటేశ్వరరావు ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిప్పు నుండి అడవులను రక్షించాలి



జన్నారం మార్చి 3 ప్రజాపాలన ప్రతినిధి :నిప్పు నుండి అడవులు రక్షించాలని పేర్కొంటూ బుధవారం ఎఫ్ డి ఓ ఏ మాధవరావు పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎఫ్ డి వో మాట్లాడుతూ అడవులకు నిప్పు పెట్టరాదని అడవులను రక్షించాలని ఇది అందరి సామాజిక బాధ్యతగా చూడాలన్నారు. ఎవరైనా అడవికి నిప్పు పెట్టినచో అరెస్ట్ సిబ్బందికి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ వెంకటేశ్వరరావు ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.



## చిన్నారుల ఆరోగ్య పరిరక్షణపై తల్లులకు అవగాహన

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో మాతృ సంరక్షణ కూడా ఒకభాగమేనని వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుమన్ కళ్యాణ్,డాక్టర్ జ్యోతి అన్నారు.బుధవారం మండల పరిధిలోని దుప్పల్లి గ్రామంలో నిర్వహించిన చిన్నపిల్లల ఆరోగ్య పరిరక్షణపై తల్లులకు వివరిస్తూ తల్లుల పరిరక్షణలో పిల్లల ఆరోగ్యంగా ఉంటారని,తల్లి గర్భిణిగా ఉన్నప్పటి నుంచి మంచి పోషకాహారం తీసుకోవాలని,వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలని,ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు కావాలని,బిడ్డ పుట్టిన గంట లోపల తల్లి పాలు పట్టాలన్నారు.చిన్నపిల్లలకు అన్ని రకాల వ్యాధి నిరోధక టీకాలు యిప్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకుడు నాశబోయిన నర్సింహా,హెల్త్ అసిస్టెంట్లు ఎన్ అనిత,జడిగే సత్తయ్య,ఆశా కార్యకర్తలు కవిత,యాదమ్మ,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదవండి ఉన్నత శిఖరాలకు ఎదగండి:విద్యార్థులతో ఎమ్మెల్యే కందాళ కాసేపు





పాలేరు (ప్రజాపాలన ప్రతినిధి) మార్చి 3 :ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం కూసుమంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, ప్రతి తరగతికి వెళ్లి విద్యార్థులతో సంభాషించారు, వారి సమస్యలు అడిగి స్కూల్లో వసతులన్నీ సక్రమంగా ఉన్నాయా లేవా ఏం కావాలి అని అడిగి తెలుసుకున్నారు విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు కష్టపడి చదవండి ఉన్నత ఉన్నత శిఖరాలకు ఎదగాలి. మంచి ఉద్యోగులు పొంది తల్లిదండ్రులకు. గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే గారు విద్యార్థిగా ఉన్నప్పుడు అనుభవాలు విద్యార్థులతో పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో టి.ఆర్.ఎస్. పార్టీ మండల అధ్యక్షులు షాట్ల పరశురాం, డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, కూసుమంచి. ఎంపీపీ. బి. శ్రీనివాస్, ఆత్మ చైర్మన్. రామ సాయం బాలకృష్ణ రెడ్డి పాల్గొన్నారు..

## ఆర్కే1ఏ గనిపై ద్వార సమావేశం - ఏఐటియుసి



క్యాతన్ పల్లి, మార్చి 3 ప్రజాపాలన ప్రతినిధి :మందమర్రి ఏరియా ఆర్కే1ఏ గనిపై ఏఐటియుసి ఆధ్వర్యంలో ద్వార సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బ్రాంచ్ కార్యదర్శి అక్బర్ అలీ విచ్చేసి బుధవారం మాట్లాడారు. కార్మికునికి వివిధ రకాల పనులు అప్పగించడం వల్ల మానసిక ఒత్తిడికి లోనై ప్రమాదాలభారిన పడు తున్నారని తెలిపారు. సింగరేణి అధికారులు ప్రమాదాలకు కార్మికులను బాధ్యులు చేసి ఛార్జ్ షీట్ ఇస్తూ సస్పెండ్ జరుగుతుంది మండిపడ్డారు. కార్మికులకు అనేక పదోన్నతులు కల్పిస్తుందని టిబిజికెఎస్ ప్రగల్భాలు పలుకుతుందని ఎద్దేవ చేశారు. స్వీపర్, వడ్రంగి పనులు చేస్తూ అనేక సంవత్సరాలుగా ఉన్న కార్మికులకు పదోన్నతి లభించలేదని గుర్తుచేశారు. కోల్ కట్టర్, టింబర్మెన్ పని చేయు కార్మికులు బదిలీ వర్కర్లు అని, ప్రమోషన్లు ఇవ్వడం లేదని కార్మికులు వాపోతున్నారని అన్నారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలలో క్వాటర్లు లేని కార్మికులకు ఇంటి అద్దె 10 శాతం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇప్పకాలయ లింగయ్య, సురమిల్ల వినయ్, గాజుల రాయమల్లు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యగిరి ఆలయంలో స్వాతి కళ్యాణం



వలిగొండ, ప్రజాపాలన ప్రతినిధి : మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ పరిధిలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బుధవారం స్వాతి నక్షత్రం సందర్భంగా శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణం వేదపండితులచే ఘనంగా నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి రవికుమార్ ఆలయ కమిటీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి దంపతులు,ధర్మకర్తలు,ఆలయ అర్చకులు,సిబ్బంది,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## మాటూరు హైస్కూల్ ఉపాధ్యాయులు వేము రాములుకు రాష్ట్రస్థాయి మదర్ తెరిసా సేవా పురస్కారం



మధిర, మార్చి 4ప్రజాపాలన ప్రతినిది :, అచరిత్వ పౌండేషన్ ప్రథమ వార్షికోత్సవాన్ని సంస్థ చైర్మన్ కృపాల్ ఆధ్వర్యంలో నెల్లూరు లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాల పరిధిలోని వివిధ జిల్లాలలో, వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారిని గుర్తించి మదర్ థెరిసా రాష్ట్ర స్థాయి సేవా? పురస్కారాలు అందజేశారు. అందులో భాగంగా ఖమ్మం జిల్లా మధిర మండలం మాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషోపాధ్యాయులు లిశ్రీ వేము రాములులి కు విద్యా రంగంలో చేసిన సేవలను గుర్తించి ఫౌండేషన్ చైర్మన్ కృపాల్, నెల్లూరు జిల్లా పార్లమెంటరీ మహిళా అధ్యక్షురాలు గౌరీ చేతులమీదుగా సేవా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో మధిర మండల విద్యాశాఖ అధికారి లిశ్రీ %%. ప్రభాకర్‌లి గారు మాట్లాడుతూ నిబద్ధతతో పనిచేస్తే గుర్తింపు ఎవరికైనా వస్తుందని, భవిష్యత్తులో మరెన్నో అవార్డులు పొందాలని, ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పురస్కార గ్రహీతకు శుభాకాంక్షలు తెలుపుతూ మరెన్నో ఇటువంటి పురస్కారాలు పొందాలని ఆకాంక్షించారు.ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి.సాయి కృష్ణమాచార్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఫ్రైడ్ ఆఫ్ ఇండియా జాతీయ అవార్డు గ్రహీత రఘునాథ్




చెన్నూర్, మార్చి 3 ప్రజాపాలన ప్రతినిది. :మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం మిట్టపల్లి కి చెందిన దుర్గం రఘునాథ్ ఫ్రైడ్ ఆఫ్ ఇండియా జాతీయ అవార్డు స్వీకరించారు. గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక సేవలో భాగంగా పేదలకు అన్నదానం, నిత్యావసరాలు అందించడంతో పాటు రక్త దానం, అవయవదానం పట్ల అవగాహన కార్యక్రమాలు, అత్యవసర పరిస్థితుల్లో రక్తం దాతలను పంపడం వంటి సేవలు చేస్తున్నందుకు ఢిల్లీలోని పూర్వర్ అచీవర్ సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో రఘునాథ్ కి బాలీవుడ్ నటుడు కునాల్ సింగ్ రాజ్ పుథ్ చేతుల మీదుగా ఫ్రైడ్ ఆఫ్ ఇండియా జాతీయ అవార్డును అందించారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ నేటి తరం యువత పలు సామాజిక కార్యక్రమాలలో పాల్గొంటూ ఆర్శంగా నిలవాలను కోరారు. అత్యవసర సమయాలలో రక్తదానం చేస్తే నిండు జీవితాన్ని కాపాడివారు అవుతారని తెలియజేశారు. అవయవదానం పట్ల మనం మరణించిన జీవించి ఉంటామని తెలిపారు. నిరుపేదలకు సేవ చేసినందుకు ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

## మడుపల్లి తాగునీటికి ఇబ్బంది కలగకుండా చర్యలు



మధిర మార్చి 4 ప్రజా పాలన ప్రతినిధి : మధిర మున్సిపాలిటీ పరిధిలో వైరా నది పై నూతనంగా చెక్ డ్యామ్ నిర్మాణం పనులు చేపట్టగా నీటిని మధిర శివాలయం వైపు మరలించడం జరిగింది. దీని వలన మడుపల్లి కి సప్లై చేసే పంప్ ల దగ్గర భూగర్భ జలాలు పడిపోయి మోటార్స్ సరిగ్గా నడవలేని పరిస్థితి ఏర్పడింది. దీనికి వెంటనే స్పందించిన కౌన్సిలర్స్ ఐ బి డి ఈ గారు, ఏ ఈ గారితో మాట్లాడి సమస్య గురించి వివరించడం జరిగింది. దానికి ఆ శాఖ వారు అనుకూలంగా స్పందించి శివాలయం ఎదురుగా ఒక కాలువ కొట్టించి మళ్ళీ పంప్ ల దగ్గర నీళ్లు నిలువ ఉండేలా చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో తెరాస నాయకులు తొగారు ఓంకార్, మేడికొండ కిరణ్ గ్రామ పెద్దలు పులిచర్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## తుంగూరులో హీరో బైక్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



బీరుపూర్, మార్చి 02 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండలం తుంగూర్ గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర హీరో బైకుల షోరూంను స్థానిక ఎంపీటీసీ ఆడెపు మల్లీశ్వరితిరుపతి యాజమాన్యం పిలుపు మేరకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి షోరూంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మసర్తి రమేష్ జడ్పీటిసి పాత పద్మరమేష్ వైస్ ఎంపీపీ బలుమురి లక్ష్మణ్ రావు సర్పంచ్ గుడిసె శ్రీమతిజితేందర్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ చేరుపూరి శుభాష్ నారపాక కమలాకర్ రంగు లక్ష్మణ్ ఏనుగు జోగిరెడ్డి నవీన్ రావు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో గ్రాడ్యుయేట్ ఓటరు గమనించాల్సిన విధి విధానాలు



పాలేరు (ప్రజాపాలన ప్రతినిధి) మార్చి 3 : (1) ఓటింగ్ సమయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటలవరకు మాత్రవే. (2) పోటీ చేసే అభ్యర్థుల పార్టీ గుర్తులుండవు. పేర్లు మాత్రమే ఉంటాయి. (3) ఓటింగ్ కు పోలింగ్ అధికారులు ఇచ్చిన పెన్ను మాత్రమే వాడాలి. మన స్వంతానివి వాడరాదు. (4) మనం ఓటువేయదలచుకున్న వ్యక్తికీ ఎదురుగ ఉన్న గడిలో 1 అని అంకె మాత్రమే వేయాలి.. (5) మిగిలిన వారికి తరువాత ఎన్ని అంకెలయినా వేయవచ్చు. ఉదా..2,3,4...ఎంతమందికయినావేయవచ్చు. (6) ఒకటి అని అక్షరాలలో రాయకూడదు. టిక్కులు పెట్టడం కానీ,కొట్టడం కానీ చేయకూడదు. అలా చేస్తే ఓటు మురిగిపోతుంది. ఇది చాలా ముఖ్యమైనది. ఇది అందరికి తెలియాలి. ఒక్క ఓటు మురిగి పోకూడదు.

## రాణి రుద్రమరెడ్డి గెలుపు కోరుతూ ఇంటింటికి ప్రచారం

వలిగొండ, ప్రజాపాలన ప్రతినిధి : ప్రస్తుతం జరుగనున్న నల్లగొండ,ఖమ్మం,వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో యువ తెలంగాణ పార్టీ అభ్యర్థి రాణి రుద్రమరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వలిగొండ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో ఇంటింటికి తిరిగి పట్టభద్రులను కలిసి ప్రచారం చేస్తూ రాణిరుద్రమ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో యువ తెలంగాణ పట్టణ పార్టీ అధ్యక్షులు నానచెర్ల రమేష్ ప్రధాన కార్యదర్శి లగ్గోని వెంకటేశం మండల నాయకులు కొండూరు సత్తయ్య పట్టణ సహాయ కార్యదర్శి బొల్లు కృష్ణ నాయకులు లవకుమార్,లింగస్వామి,శంకర్,వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా భక్త మార్కండేయ ఆలయ వార్షికోత్సవం



గొల్లపల్లి ,మార్చి03 (ప్రజాపాలన ప్రతినిధి): గొల్లపల్లి మండలం రంగదాముని పల్లె గ్రామంలోని శ్రీభక్త మార్కండేయ ఆలయ11వ వార్షికోత్సవం పురస్కరించుకుని సుందరంగా అలంకరించనున్న స్వామివారి కి విశేష పూజలు నిర్వహించారు, రుద్రపారాయణ, హెూమము,ఆలయ అర్చకులు గుండీ వినయ్ శర్మ బృందంచే పూజలు నిర్వహిం చారు. ఆలయ కమిటీ పద్మశాలీ కులబందావులు అన్నదానం చేసారు .ఈ కార్యక్రమంలో గ్రామంలో ప్రజలు,శివ దీక్ష పరులు,స్వామివారి దర్శనం చేసుకొని అనందం వ్యక్తం చేశారు.

# సిగరెట్‌తో ప్రాణాలకే చేటు



ధూమపానం ప్రాణాలకు చేటుగా మారుతోంది. టెన్షన్ తట్టుకోలేక కొందరు...రిలాక్స్ కోసం మరికొందరు పొగతాగుతున్నారు. పొగరాయుళ్లకే కాదు...వారికి సమీపంలో ఉండే వాళ్లకూ ప్రమాదకరంగా మారుతోంది. ఒక సిగరెట్‌తోనే ప్రాణం పోతుందా? అంటూ అనేక మంది వాటికి అలవాటు పడి కేన్సర్ ముప్పున పడుతున్నారు. సాధారణంగా 15 నుంచి 24 ఏళ్ల మధ్య వయసున్న యువతలో పొగతాగేవాళ్లు ఎక్కువగా ఉంటున్నారని వైద్యులు తెలిపారు. పొగరాయుళ్లలో 32 శాతం మంది ఈ వయస్సు వాళ్లేనని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. ధూమపానం వల్ల 32 నుంచి 40 సంవత్సరాలలోపు వాళ్లలో 30 శాతం మంది కేన్సర్‌బారిన పడుతున్నారు. రిలాక్స్ కోసం 34 శాతం మంది టెన్షన్ తట్టుకోలేక 35 శాతం మంది, స్టైల్ కోసం 10 శాతం మంది సిగరెట్ తాగుతున్నట్లు వైద్యులు వివరించారు. వందమంది యువతుల్లో 10 శాతం మంది రెగ్యులర్‌గా సిగరెట్ తాగుతున్నారని, అందులో 21 శాతం మంది అప్పడప్పుడు స్మోకింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ధూమపానం వల్ల గొంతు, జీర్ణాశయం, పెదవులు, నాలుక, నోరు, స్వరపేటిక, కిడ్నీ, మూత్రాశయం కేన్సర్ల బారిన పడే వాళ్ల సంఖ్య పెరుగుతోందని వైద్యులు పేర్కొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో తాగితే శిక్ష

బహిరంగంగా ధూమపానం చేసిన వారికి రూ.100 నుంచి రూ.200 దాకా జరిమానా విధించొచ్చు. సిగరెట్ తాగాలని ప్రచారంచేస్తే తొలివిడతగా రూ.1000 జరిమానా, రెండేళ్లజైలుశిక్ష, రెండోసారి తప్పు చేస్తే ఐదేళ్లవరకు జైలుశిక్ష, 5వేల జరిమానా విధిస్తారు. పొగాకు ఉత్పత్తులను హెచ్చరికలులేకుండా విక్రయిస్తే ఏడాది జైలుశిక్ష, రూ.1000 జరిమానా. విద్యాసంస్థలకు 100 మీటర్ల లోపు పొగాకు ఉత్పత్తులను విక్రయించడం నిషేధం.

నిషేధమా...నివేక్కడా....

బహిరంగ ప్రదేశాలు, కొన్ని ముఖ్యమైన కార్యాలయాల్లో ధూమపానం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలి. ధూమపానాన్ని నిషేధిస్తూ చట్టం కూడా అమల్లో ఉంది. కానీ అది ఆచరణలో మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. తొమ్మిదేళ్ల నుంచి ధూమపానం నిషేధ చట్టం అమల్లో ఉన్నప్పటికీ పెద్దగా పట్టించుకోవడం లేదు.

సిగరేట్ తాగితే....!!

ఒక సిగరెట్ తాగితే 4200 విషవాయువులు శరీరంలోకి వెళ్తాయి.

15 శాతంసిగరెట్లు, 45శాతం బీడీ లు, 30 శాతం సిగార్లు తాగుతున్నారు.

పొగతాగడం మానుకుంటామని కౌన్సెలింగ్‌కు వస్తున్న వారు 35 సంవత్సరాలు దాటిన వారే ఉంటున్నారు.

పొగతాగేవారిలో గుండె సమస్యలు అధికంగా ఉంటున్నాయి.

పొగబారిన పడుతున్నవారిలో మహిళలు, పిల్లలు కూడా ఉంటున్నారు.

ప్రపంచంలో పొగ తాగటం వల్ల ప్రతి ఎనిమిది సెకన్లకూ ఒకరు చనిపోతున్నారు.

పొగతాగడం వల్ల పక్కన వారికీ ప్రమాదమే.

గర్భిణులు ధూమపానం చేయడం వల్ల పుట్టబోయే బిడ్డలకు ప్రమాదమే.

ఛాతివైద్యం కోసం వచ్చి మృతి చెందుతున్న వారిలో 50 శాతం మంది పొగ తాగేవారే ఉంటున్నారు.

ఇలా చేస్తే...

సిగరెట్ మానేయాలనుకుంటే ఈరోజే ఆ పని మొదలు పెట్టాలి

సిగరెట్ తాగాలనిపించినప్పుడు చూయింగ్‌గమ్, చాక్లెట్స్ వాడాలి.

సిగరెట్ ఆలోచన వచ్చినప్పుడు ఆ ధ్యాసను మరో వైపు మార్చాలి.

సిగరెట్‌పై ధ్యాస పోకుండా ధ్యానం, యోగా లాంటివి చేయాలి.

పొగ తాగడాన్ని తగ్గించుకోలేక పోతే ఫార్మాకో థెరపీ తీసుకోవాలి.

## నెలకు 5 రోజులపాటు ప్రత్యేకమైన ఆహారం



మందులు, ఇంజెక్షన్ల గొడవ లేకుండా సహజ పద్ధతులతో మధుమేహాన్ని తగ్గించే ఓ కొత్త పద్ధతిని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. నెలలో 5 రోజులపాటు ఆహార నియమాలు పాటించడం ద్వారా టైప్-1, టైప్-2 మధుమేహ ఇబ్బందులనుంచి ఉపశమనం పొందవచ్చని తెలిపారు. ఇందుకోసం ప్రత్యేకమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచిస్తున్నారు. అందులో కార్బొహైడ్రేట్లు, ప్రొటీన్లు తక్కువ మొత్తంలో ఉండడంతోపాటు ఆరోగ్యకరమైన ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయన్నారు. ఫాస్ట్ మిమికింగ్ డైట్(ఎఫఎండీ)గా వ్యవహరించే ఈ ఆహారం ముఖ్య ఉద్దేశం ఓవైపు శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తూ..శరీరాన్ని మాత్రం ఉపవాసం చేస్తున్న భ్రమలో ఉంచడమేనని తెలిపారు. ఈ తేలికపాటి ఆహారపదార్థాలు శరీరంలోకి చేరినా జీర్ణవ్యవస్థలో పేరుకుపోయే అవకాశం ఉండదని కాలిఫోర్నియా వర్సిటీ పరిశోధకులు వివరించారు. ఉపవాసంవల్ల కలిగే ప్రయోజనాలను దీంతో పొందొచ్చని, ఇది శరీరంలోని వివిధ వ్యవస్థల పనితీరును మెరుగు పరుస్తుందని చెప్పారు. క్లోమగ్రంథి కణాలను ప్రేరేపించి ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుందన్నారు. ఈమేరకు ఎలుకలు, మానవ కణాలపై జరిపిన పరిశోధనలో సానుకూల ఫలితాలు సాధించినట్లు లాంగెవిటీ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ వాల్టర్ తెలిపారు.

## రోజూ 3 గంటలు టీవీ చూస్తే మధుమేహ ముప్పు



రోజుకు 3 గంటలపాటు టీవీ చూడడం లేదా స్మార్ట్ ఫోన్, టాబ్లెట్‌తో ఆడే పిల్లలు భవిష్యత్తులో మధుమేహ బాధితులుగా మారే ప్రమాదం ఉందని తాజా అధ్యయనం హెచ్చరించింది. గంటల తరబడి స్క్రీన్‌ను చూడడంవల్ల అనారోగ్యాల ముప్పు పెరుగుతుందన్నారు. శరీరంలో కొవ్వు పేరుకుపోవడం, ఇన్సులిన్ నిరోధకత, రక్తంలో చక్కెర శాతాన్ని నియంత్రించే హార్మోన్ విడుదలపై ప్రభావం తదితర దుష్పరిణామాలు ఎదురవుతాయని లండన్ శాస్త్రవేత్తలు వివరించారు. ఈమేరకు యూకే వ్యాప్తంగా 9-10 ఏళ్ల వయసున్న 4500 మంది పిల్లలను పరీక్షించి ఈ విషయాన్ని నిర్ధారించుకున్నట్లు తెలిపారు.

## తుమ్మును ఆపితే మరణమే?



నోటి నుంచి అకస్మాత్తుగా అతి వేగంతో వచ్చే తుమ్మును ఆపితే కొన్ని సందర్భాలలో ప్రాణం పోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తుమ్ము ద్వారా శక్తివంతమైన గాలి బయటకు వస్తుందనీ, దీనిని ఆపితే తుమ్ములోని గాలి బుడగలు గుండె, మెదడు కణజాలంలోకి ప్రవేశించి వెంటనే మరణం సంభవించవచ్చని వారు హెచ్చరిస్తున్నారు. మామూలుగా తుమ్ము అనేది అశుభశూచకంగా భావించి దీన్ని బయటకు రాకుండా అడ్డుకుంటారనీ, ఇలా అడ్డుకోవడం అనేది వారి మరణాన్ని వారే ఆహ్వానించుకోవడం అని నిపుణులు చెబుతున్నారు. తుమ్ముద్వారా బయటకు వచ్చే శబ్దం ఇతరులను ఇబ్బంది పెడుతుంది అనుకుంటే నోటిక ఏదైనా అడ్డు పెట్టుకుని తుమ్మాలని వారు సూచిస్తున్నారు. అంతే తప్ప దాన్ని ఆపే ప్రయత్నం చేయడకూడదని వారు సూచిస్తున్నారు.

## పాదరక్షలతో అనారోగ్యం?



అనారోగ్యానికి రకరకాల కారణాలను కనుగొన్న పరిశోధకులు ఇప్పుడు సరైన పాదరక్షలు ధరించకపోతే అనారోగ్యం బారినపడక తప్పదని అంటున్నారు. పాదరక్షల వలన కలిగే సమస్యల గురించి ఇటీవల ఓ పరిశోధన నిర్వహించారు. సుమారు మూడు వేల మంది మీద వీరు అధ్యయనం నిర్వహించారు. వీరిలో చాలా మంది తమ పాదాలకన్నా పెద్దవో చిన్నవో ఉన్న చెప్పులను వేసుకుంటున్న వారే! దీని వలన వారి ఆరోగ్యంలో వస్తున్న మార్పులను చూసి పరిశోధకులు ఆశ్చర్యపోయారు. తమ పాదాల కన్నా తక్కువ ఉండే చెప్పులను వేసుకునే వారు పలు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నట్టు వీరు గుర్తించారు. నడుస్తూ నడుస్తూ తరచూ అదుపు తప్పి పడిపోవడం, పాదాల నొప్పులు, నడకలో మార్పులు తదితర సమస్యలను గుర్తించారు. ఈ సమస్యలే భవిష్యత్తులో ప్రాణాంతకం కావచ్చని వీరు హెచ్చరిస్తున్నారు. పాదరక్షల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవలసిందే! అని వారు సూచిస్తున్నారు.

## మధ్యవయస్కుల్లో 8శాతం మగాళ్లకు మధుమేహం



ఆహార అసమతుల్యత వల్ల దేశంలోని మధ్యవయస్కులు వ్యాధుల బారిన పడుతున్నారు. 15-49 మధ్య వయసున్న దాదాపు 8శాతం మంది పురుషులు, 5.8 శాతం మహిళలు మధుమేహంతో బాధపడుతున్నారని కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. అంతేకాకుండా, 2015-16 జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-4 ప్రకారం 13.6 శాతం పురుషులు, 8.8 శాతం మహిళలు అధిక రక్తపోటుతో బాధపడుతున్నారని, 13శాతం మంది హైపర్ సెన్సిటివిటీతో ఇబ్బందిపడుతున్నారని కేంద్ర ఆరోగ్య సహాయ మంత్రి అనుప్రియా పటేల్ రాజ్యసభలో సమాధానమిచ్చారు.

## అల్సర్లకు విరుగుడు

ఆకలిగా ఉంటుంది.. ఏదైనా తింటే ముద్ద గొంతు దిగదు. మమకారం కొద్దీ కాస్త కారం తిన్నామా.. అంతే కడుపులో మంట. పుల్లటి తేన్పులు.. ఛాతీలో నొప్పి.. ఈ ఇబ్బందులన్నీ అల్సర్ల కారణంగానే వస్తాయి. కడుపులో అల్సర్లను ఇంటి వైద్యం ద్వారా అరికట్టవచ్చు. ఒక కప్పు మెంతికూర ఆకులను నీళ్లలో ఉడికించాలి. వాటిలో కొద్దిగా ఉప్పు కలపాలి. నీటిని వడగట్టి గోరువెచ్చగా ఉన్నప్పుడు తాగాలి. ఇలా రోజుకు రెండుసార్లు చేస్తే అల్సర్లు తగ్గుముఖం పడతాయి. క్యాబేజీ రసం తాగడం వల్ల కడుపులోని అల్సర్లు తగ్గిపోతాయి. ఈ రసాన్ని రాత్రి పడుకోబోయే ముందు తాగాలి.

అడపాదడపా అరటిపండ్లు ఆరగించాలి. బనానాలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ పదార్థాలు అల్సర్లను అరికడతాయి. కడుపులో మంట తగ్గించడంలో తేనె బాగా ఉపయోగపడుతుంది. ప్రతి రోజూ బ్రేక్‌ఫాస్ట్ తర్వాత గ్లాసెడు నీళ్లలో ఒక టేబుల్ స్పూన్ తేనె కలిపి తీసుకుంటే మంచి గుణం కనిపిస్తుంది. కొబ్బరి నీళ్లు అల్సర్లను తగ్గిస్తాయి. పల్చటి మజ్జిగ

## ఆర్థరైటిస్‌కు దీటైన వైద్యం



శరీరంలోని రోగనిరోధక వ్యవస్థలో జీవక్రియల మార్పుల వలన, జన్యుపరమైన మార్పుల వలన వచ్చు కీళ్లజబ్బులలో రుమటాయిడ్ ఆర్థరైటిస్ ఒకటి. ప్రపంచంలో 0.5 నుంచి 1 శాతం వరకు ఈ జబ్బుతో బాధపడుతున్నారు. 15 ఏళ్లలోపు వయస్సు గల వారిలో ఈ జబ్బు రావడం చాలా అరుదు. 20 నుంచి 80 సంవత్సరాల మధ్య వయస్సు వారిలో వచ్చే అవకాశం చాలా ఎక్కువ. పురుషుల్లో కన్నా స్త్రీలలో మూడింతలు అధికంగా వచ్చే అవకాశం ఉంటుంది.

కారణాలు

శరీరంలోని జీవక్రియల అసమతుల్యత వల్ల, రోగనిరోధక వ్యవస్థలోని మార్పుల వల్ల జబ్బు వస్తుంది. దీనితో పాటు శారీరక, మానసిక ఒత్తిడి కూడా ఒక కారణంగా చెప్పవచ్చు. మానసిక ఒత్తిడి వల్ల జన్యుపరమైన మార్పులు సంభవించి ఈ జబ్బు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఎవరైతే సరైన ఆరోగ్య పద్ధతులు పాటించని వారు, దూమపానం, మద్యపానం తీసుకునే వారిలో ఈ జబ్బు వచ్చే అవకాశం ఉంటుంది.

లక్షణాలు

ఈ కీళ్ల జబ్బు వల్ల కీళ్లలో సైనోవియల్ మెంబ్రేన్ దెబ్బతింటుంది. కీళ్లలో అనవసరమైన ఫైబ్రస్ టిష్యూ పేరుకుపోతుంది. దానిని ప్యానస్ అంటారు. ఈ ప్యానస్ అనే చెడు పదార్థం వల్ల కీళ్లలో కార్టిలేజ్ దెబ్బతింటుంది. కీళ్లలో వాపులు తరచుగా వస్తూపోతూ ఉంటాయి. ఈ జబ్బులో లక్షణాలు కొన్నిసార్లు అధికం కావడం, తాత్కాలికంగా ఉపశమనం లభించడం జరుగుతుంది. లక్షణాలు అధికమైనపుడు జ్వరం, కీళ్లలో వాపులు, కీళ్లు ఎరుపెక్కడం, కీళ్లు బిగుసుకుపోవడం, తీవ్రమైన నొప్పి, కదలికలు తగ్గిపోవడం, ఆకలి తగ్గిపోవడం జరుగుతుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్‌లో చేతి మణికట్టు కీళ్లు, చేతి వేళ్లు, మోచేతి కీళ్లు, మోకాళ్లు ఎక్కువగా దెబ్బతినే అవకాశం ఉంటుంది. ఈ ఆర్థరైటిస్‌లో కేవలం కీళ్లు దెబ్బతినడమే కాకుండా శరీరంలో ఇతర అవయవాలు కూడా దెబ్బతింటాయి. ఊపిరితిత్తులలోని పైపొర, గుండె పైపరొ, దెబ్బతినే అవకాశం ఉంటుంది. తద్వారా గుండెనొప్పి వచ్చే అవకాశం ఉంటుంది. తరచుగా ఊపిరి తిత్తుల్లో ఇన్‌ఫ్లమేషన్ కారణంగా తుమ్ములు రావడం, దగ్గురావడం జరుగుతుంది. రక్త కణాల సంఖ్య పడిపోయి ఎనీమియాకు కారణమవుతుంది. ప్లీహం వాపుకు గురవు తుంది. కళ్లు, నోరు పొడిబారిపోవడాన్ని జోగ్రెన్ సిండ్రోమ్ అంటారు. చర్మం కింది భాగంలో గులికల్లాంటి ఆకారాలు ఏర్పడతాయి. వీటిని రుమటాయిడ్ నొడ్యుల్స్ అంటారు.

వ్యాధి నిర్ధారణ

రక్తంలోని యాంటీబాడీస్ కనుగొనే పరీక్ష రుమటాయిడ్ ఫ్యాక్లటర్(ఆర్ఎ) పరీక్ష ద్వారా నిర్ధారించవచ్చు. అలాగే యాంటీ సీసీపీ, యాంటీ సిట్రులినేటెడ్, పెప్టైడ్ పరీక్ష ద్వారా నిర్ధారించవచ్చు. కీళ్లను ఎక్స్‌రే తీయించి ఎముకలలో ఎరోషన్స్ గుర్తించి నిర్ధారించవచ్చు. సాధారణ పరీక్షలు సీబీపీ, ఈఎస్ఆర్, సీఆర్‌పీ పరీక్షలు కూడా వ్యాధి నిర్ధారించడంలో సహాయపడతాయి.

జాగ్రత్తలు

కీళ్లజబ్బులు బారినపడకుండా ప్రతిరోజు వ్యాయామం చేయాలి. సరియ్యైన పోషకాహారం తీసుకోవాలి. ఎలాంటి వైరల్ ఇన్‌ఫెక్షన్లు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. శారీరక, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి ప్రతిరోజు యోగా, ధ్యానం చేయాలి.

హొమియో వైద్యం

రోగి మానసిక, శారీరక లక్షణాలను అనుసరించి హొమియో వైద్యం ఇవ్వడం జరుగుతుంది. లెడంపాల్, బ్రయోనియా, రస్టాక్స్, కాల్చికమ్, బెంజోయిక్ ఆసిడ్, కాలిమూర్, పల్సటిల్లా తదితర మందులు ఉపకరిస్తాయి.

## క్షయను వేగంగా గుర్తించే రక్తపరీక్ష

ఏటా వేలాది ప్రాణాలను హరిస్తున్న క్షయ వ్యాధిని వేగంగా నిర్ధారించే సరికొత్త రక్తపరీక్షను శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. వ్యాధి నిర్ధారణతో పాటు, వ్యాధి తీవ్రతనూ ఈ పరీక్షతో తెలుసుకోవచ్చని చెప్పారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న పరీక్షలతో టీబీ నిర్ధారణకు రోజులు, వారాల తరబడి సమయం పడుతోందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు కోటి మంది టీబీ బారిన పడుతుండగా, 20 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. తాజా రక్తపరీక్ష ద్వారా టీబీని గంటల వ్యవధిలో గుర్తించి, వ్యాధి విస్తరణకు అడ్డుకట్ట వేయవచ్చని అరిజోనా యూనివర్సిటీ పరిశోధకుడు టోనీ హూ పేర్కొన్నారు.



# లిప్‌స్టిక్...హెల్త్‌కు ట్రబుల్



అమ్మాయిలకు పెదవులపై లిప్‌స్టిక్ పూయనిదే మనస్సు ప్రశాంతంగా ఉండదు. హ్యాండ్ బ్యాగ్‌లో లిప్‌స్టిక్ బాటిల్ లేనిదే బయట అడుగు పెట్టరు. యువతులు, పిల్లలు ఇలా అన్ని వయస్సుల వారు లిప్‌స్టిక్‌పై యమ ఆసక్తి చూపుతున్నారు. కొన్ని రకాల లిప్‌స్టిక్‌ను ఎడాపెడా పెదవులపై రుద్దేస్తుండడంతో ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతోంది. ప్రస్తుతానికి లిప్‌స్టిక్ అందం కోసం పెట్టుకున్నప్పటికీ రాను రానూ తీవ్ర అనారోగ్యానికి దారి తీస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. లిప్‌స్టిక్‌ను ఎక్కువ సార్లువినియోగించిన వారు పలు అనారోగ్య సమస్యలతో వైద్యులను ఆశ్రయిస్తున్నారు.

చాలా మంది అమ్మాయిలు లిప్‌స్టిక్‌ను తమకు తెలియకుండానే మింగేస్తున్నారు. లిప్‌స్టిక్‌ను పెదవులపై రుద్దినప్పుడల్లా.. అది కడుపులోకి పోతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. రో జుకు 12 నుంచి 15 సార్లు పూసే అమ్మాయిల్లో 8.7 మిల్లిగ్రామ్‌ల లిప్‌స్టిక్‌ను మింగేస్తున్నారని వైద్యులు చెబుతున్నారు. పెదవులు ఎండినట్లు అనిపించిన ప్రతిసారీ నాలుకతో తడుపుకోవడం సర్వసాధారణం. అప్పుడు పెదవులకున్న లిప్‌స్టిక్ వాళ్లకు తెలియకుండానే కడుపులోకి పోతుందని వైద్యులు వివరించారు. అలాగే కాఫీ, టీ, జ్యూస్, నీళ్లు తాగినప్పుడు లిప్‌స్టిక్‌ను మింగేస్తున్నారని, అలాగే లిప్‌స్టిక్‌ను పూర్తిగా తొలగించకుండా భోజనం చేస్తున్నారని, దీం తో చాలా ఎక్కువగా లిప్‌స్టిక్ కడుపులోకి చేరుతుంద ని డాక్టర్లు పేర్కొంటున్నారు. లిప్‌స్టిక్‌లో సీసం ఉండడంతో అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని వైద్యులు తెలిపారు. కొంత మంది తమ డ్రెస్‌ను బట్టి రకరకాల లిప్‌స్టిక్ కలర్స్‌ను వాడుతున్నారు. ఇది వారి ఆరోగ్యంపై మ రింత ప్రభావం చూపుతోందని వైద్యులు చెబుతున్నారు.

నెలకు రెండు, మూడు కేసులు...

లిప్‌స్టిక్‌ను ఎడాపెడా వాడేవారు.. అది పూయనిదే బయటికి వెళ్లలేని వారు.. అప్పటికి అందంగా కనిపించాలని అనుకుని లిప్‌స్టిక్ వాడేవారు కూడా అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. ఇలా అనారోగ్య సమస్యలతో నెలకు ఇద్దరు, ముగ్గురు తమ ను సంప్రదిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఎక్కువ మంది జీర్ణకోశ వ్యా? ధులకు సంబంధించిన సమస్యలతో వస్తున్నారని డాక్టర్లు చెబుతున్నారు. పరీక్షలు చేసే ముందు వారు వినియోగించే ఆహార పదార్థాలు, ఇతర వస్తువులపై ఆరా తీయడంతో అస లు విషయం బయట పడుతోందని డాక్టర్లు పేర్కొంటున్నారు. దీనివల్ల భవిష్యతలో తీవ్ర అనారోగ్య సమస్యలు చుట్టుముట్టే ముప్పు ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

ముమ్మందు ముప్పే....

లిప్‌స్టిక్‌వల్ల తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తాయి. కొన్ని రకాల లిప్‌స్టిక్‌ల్లో 10 పీపీఎం సీసం ఉంటోంది. ఇంతస్థాయిలో సీసం ఉంటే ప్రమాదకరం. 0.1 పీపీఎం వరకు సీసం ఉంటే పర్వాలేదు. కానీ ఎక్కువ స్థాయిలో ఉంటే చాలా ముప్పు. లిప్‌స్టిక్‌లో సీసం పెరిగిందని ఎఫ్‌డీఏ హెచ్చరించింది. లిప్‌స్టిక్ ఎక్కువగా వాడడం వల్ల నరాలకు సంబంధించిన జబ్బులు, మూత్రపిండాలు, ఎముకలు, కేన్సర్‌వంటి వ్యాధులొచ్చే అవకాశముంది. మరి కొందరికి గైనిక్ సమస్యలూ వస్తాయి.

– డా.సుమిత కౌర్,
జనరల్ ఫిజీషియన్, కాంటినెంటల్ ఆస్పత్రి


జీర్ణకోశ సమస్యలు...

లిప్‌స్టిక్ కడుపులో చేరిన వెంటనే ఇబ్బంది కలిగించదు. నె మ్మదిగా దాని ప్రభావం జీర్ణకోశ వ్యవస్థపై చూపుతోంది. లిప్‌స్టిక్ మింగిన వారికి ఇరిటేబుల్ వంటి ఇబ్బందికర పరిస్థితులు ఉంటాయి. లిప్‌స్టిక్‌ను వాడే మోతాదు, సంఖ్యను బట్టి అనారోగ్య సమస్యల తీవ్రత ఎక్కువగా ఉంటోంది. రోజుకు మూడు సార్ల కంటే ఎక్కువగా లిప్‌స్టిక్‌ను వినియోగించొద్దు.

– డాక్టర్ అమర్‌నాథ్,
గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు, కేర్ ఆస్పత్రి



# కింగ్ డెసిషన్ కరెక్టేనా..?



'కింగ్' అక్కినేని నాగార్జున నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్టైనర్ "వైల్డ్ డాగ్" ఏప్రిల్ 2న థియేటర్స్ లో విడుదల అవుతున్నట్లు ప్రకటించారు. దర్శకుడు అహిషోర్ సాల్మోన్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని మాట్నీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై నిరంజన్ రెడ్డి – అన్వేష్ రెడ్డి నిర్మిస్తు న్నారు. నిజానికి ఈ సినిమాని లాక్ డౌన్ లో థియేటర్స్ క్లోస్ అవడంతో నెట్ ఫ్లిక్స్ ఓటీటీకి అమ్మేశారు. అయితే ఇప్పుడు థియేటర్స్ రీ ఓపెన్ అవడమే కాకుండా ఎప్పటిలాగే ప్రేక్షకులు వస్తుండటంతో ఓటీటీ అగ్రిమెంట్ ను క్యాన్సిల్ చేసుకుని థియేట్రికల్ రిలీజ్ కి వెళ్తున్నారు. అయితే 'క్రాక్' 'ఉప్పెన' సినిమాలు హిట్ అవడంతో 'వైల్డ్ డాగ్' ని థియేట్రికల్ రిలీజ్ కి షిఫ్ట్ చేయడం కరెక్టేనా? మార్కెట్ పరంగా ఈ సినిమా వర్కవుట్ అవుతుందా? అనే డిస్కషన్ సినీ వర్గాల్లో జరుగుతోంది. నెట్ ఫ్లిక్స్ ఓటీటీ వారు 'వైల్డ్ డాగ్' చిత్రానికి సుమారు 35 కోట్లు ఆఫర్ చేసినట్లు టాక్. ఇదే కనుక నిజమైతే ప్రొడ్యూసర్స్ లాభాల్లో ఉన్నట్లే. ఎందుకంటే 'సోగ్గాడే చిన్నినాయనా' 'ఊపిరి' సినిమాల తర్వాత నాగార్జున నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఘోరంగా దెబ్బ తిన్నాయి. 'ఆఫీసర్' 'మన్మథుడు 2' చిత్రాలు మినిమమ్ ఓపెనింగ్స్ తెచ్చుకోలేకపోయాయి. ఇలా చూసుకుంటే 'వైల్డ్ డాగ్' సినిమాకి రిటర్న్ ఏ స్థాయిలో వస్తాయనేది ప్రశ్నార్థకమే. అందులోను ఇది అన్ని వర్గాల వారిని థియేటర్స్ కు రప్పించే సినిమా అని చెప్పలేం. సినిమా విడుదలై హిట్ టాక్ వస్తే మంచి కలెక్షన్స్ వస్తాయి.. లేకపోతే లేదు. కానీ ఇప్పుడు నాగ్ మాత్రం వేరే సినిమాల రిజల్ట్ ని బట్టి ఓటీటీ డీల్ ని క్యాన్సిల్ చేసుకుని థియేటర్స్ లోకి వస్తున్నాడు. ఫ్యాన్సీ డీల్ వదులుకున్నారు అంటే ఇప్పుడు అంత కుమించి వసూలు చేయాల్సి ఉంటుంది. మరి కింగ్ డెసిషన్ ఏ మేరకు వర్క్ ఔట్ అవుతుందో చూడాలి. ఇకపోతే నెట్ ఫ్లిక్స్ వారి తో ఓటీటీ డీల్ క్యాన్సిల్ చేసుకున్నా శాటిలైట్ రైట్స్ వారి దగ్గరే ఉన్నాయని.. కాకపోతే ముందు అనుకున్న డీల్ కంటే కాస్త తక్కువ వస్తుందని ప్రొడ్యూసర్ తెలిపారు. 'ఓటీటీకి అమ్మి బయటకొచ్చి థియేటర్ లో విడుదల అవుతున్న తొలి సినిమా ఇదే. ఈ సినిమా విడుదలైన 30 40 రోజుల తర్వాత ఓటీటీలో విడుదల అవకాశం ఉంది' నిర్మాత నిరంజన్ రెడ్డి చెప్పుకొ చ్చారు. నాగ్ సైతం 'ఇది ఓటీటీ కోసం తీసిన సినిమా కాదని.. బిగ్ స్క్రీన్ పై ఎక్స పీరియన్స్ చేయాల్సిన సినిమా అని.. తప్పకుండా అందర్నీ అలరిస్తుందని' ధీమా వ్యక్తం చేశారు.

# ముంబై ఫేజ్ 3 వరల్డ్‌లో ప్రభాస్ భారీ బంగ్లా?




డార్లింగ్ ప్రభాస్ పాన్ ఇండియా స్టార్ డమ్ గురించి చెప్పాల్సిన పనే లేదు. బాహుబలి – సాహో చిత్రాలతో హిందీ మార్కెట్లోనూ పాగా వేశాడు. ప్రభాస్ నటించే ఏ సినిమా అయినా పాన్ ఇండియన్ కేటగిరీ లోనే రిలీజవుతున్నాయి. ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలు పాన్ ఇండియా స్థాయిలోనే తెరకెక్కుతున్నాయి. ఓంరౌత్ తో ఆదిపురుష్ 3డి స్ట్రెయిట్ హిందీ సినిమా. తెలుగు–తమిళం సహా దక్షిణాదిన అనువాద వెర్షన్లు రిలీజవుతాయి. టీసిరీస్ భూషణ్ కుమార్ ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ మూవీకి ప్రభాస్ అత్యంత భారీ పారితోషికం అందుకోనున్నాడని టాక్ వినిపిస్తోంది. హిందీ మీడియాలో అయితే ఏకంగా ప్రభాస్ ఈ చిత్రం కోసం 100 కోట్లు అందుకుంటున్నాడన్న ప్రచారం సాగిపోతోంది. ఇదిలా ఉంటే.. తాను నటించే ప్రతి సినిమాలోనూ ముంబై నేపథ్యం తప్పనిసరి చేస్తున్నాడు ప్రభాస్. ముంబై పరిసరాలు అక్కడ లొకేషన్లలోనే తన సినిమాల్ని తెరకెక్కించేందుకు పకడ్బందీ ప్లాన్ తో ఉన్నాడట. ఆదిపురుష్ 3డిని కూడా అక్కడ కొన్ని స్టూడియోల్లో తెరకెక్కిస్తున్నా రు. దానికోసం కొన్ని నెలల పాటు ముంబైలోనే ఉండాల్సి ఉంటుందని.. ఆ క్రమంలోనే అక్కడా ఒక సొంతఇల్లు ఉంటే బావుంటుందని భావిస్తున్నాడట. ముంబైలోని సెలబ్రిటీలు ఉండే చోట ఒక కాస్ట్ లీ భవంతిని కొనేయాలన్న ప్లాన్ తో ఉన్నాడని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇల్లు కొనేందుకు ఆదిపురుష్ 3డి నిర్మాతలే సాయం చేస్తున్నారని చెబుతున్నారు. ఇక తనకు వచ్చే పారితోషికాన్ని ప్రభాస్ అక్కడే పెట్టుబడి పెట్టేస్తున్నాడంటూ తెలుగు మీడియాల్లోనూ వేడిగా గాసిప్ షికార్ చేస్తోంది. ముంబై బాంద్రా.. కుర్లా అంధేరి వంటి చోట్ల ఇల్లు కొనాలంటే 50–80కోట్లు సుమారుగా పెట్టాల్సి ఉంటుంది. చూస్తుంటే అంత పెద్ద మొత్తం ప్రభాస్ అక్కడ ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుందేమో! అయితే డార్లింగ్ ఈ విషయాన్ని అధికారికంగా చెప్పేవరకూ ఏదీ కన్ఫామ్ చేయలేం. ఎలాగూ ఒక పెట్టుబడిగా కూడా ఉంటుందన్న ఉద్దేశంతో ముంబయిలోని ఖరీదైన ప్రాంతంలో పెద్ద ఇల్లు కొనుక్కోవాలని ప్రభాస్ చూస్తున్నట్లు సమాచారం. పదుల కోట్ల మొత్తంలోనే ఇందుకోసం పెట్టుబడి పెడుతున్నాడట. బహుశా ఆదిపురుష్ సినిమాకు వచ్చే పారితోషకమంతా ఇంటి మీదే పెట్టేస్తున్నాడేమో ప్రభాస్.

# 'వకీల్ సాబ్' నాన్ థియేట్రికల్ రైట్స్ అంత రేటు పలికాయా..?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ "వకీల్ సాబ్". వేణు శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని బోనీ కపూర్ సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు – శిరీష్ కలసి నిర్మిస్తున్నారు. ఇది హిందీలో అమితాబ్ నటించిన 'పింక్' చిత్రానికి రీమేక్. పవన్ ఇందులో లాయర్ గా కనిపిస్తుండగా.. శృతి హసన్ ఆయనకు జోడీగా నటించింది. నివేధా థామస్ – అంజలి – అనన్య కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 9న విడుదల చేయనున్నారు. అయితే ఈ సినిమా నాన్ థియేటర్స్ రైట్స్ గురించి సినీ వర్గాల్లో ఓ టాక్ వినిపిస్తోంది. 'వకీల్ సాబ్' సినిమా శాటిలైట్ రైట్స్ ప్రముఖ ఎంటర్టైన్మెంట్ ఛానల్ 'జీ' టీవీ వారు సొంతం చేసుకున్నారట. మొత్తం మీద డిజిటల్ మరియు శాటిలైట్ రైట్స్ కలుపుకొని 30 కోట్లకు నాన్ థియేట్రికల్ రైట్స్ అమ్మారని ప్రచారం జరుగుతోంది. ఇక హిందీ డబ్బింగ్ రైట్స్ మిగిలి ఉన్నప్పటికీ.. ఈ సినిమా ఆల్రెడీ హిందీ రీమేక్ కావడంతో ఏ రేటుకు అమ్ముడుపోతాయో చూడాలి. ఇకపోతే పవన్ చాలా గ్యాప్ తర్వాత సిల్వర్ స్క్రీన్ పై కనిపించనున్న 'వకీల్ సాబ్' కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పాజిటివ్ టాక్ వస్తే మాత్రం ఈ సినిమా భారీ వసూళ్ళు రాబట్టే అవకాశం ఉంది. థియేటర్స్ లో 100 శాతం సీటింగ్ ఆక్యుపెన్సీకి అనుమతులు ఉండటం.. మంచి రిలీజ్ డేట్ కూడా దొరకడం 'వకీల్ సాబ్' కి కలిసొచ్చే అంశాలని చెప్పవచ్చు.

# ఆ విషయంలో బ్యాచిలర్ ఇంకా ఎలిజిబుల్ కాలేదా..??



అక్కినేని యంగ్ హీరో అఖిల్ నటిస్తున్న మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ సినిమా ప్రస్తుతం చివరిదశలో ఉంది. రొమాంటిక్ లవ్ స్టోరీగా తెరకెక్కిన ఈ సినిమాలో స్టార్ హీరోయిన్ పూజాహెగ్డే హీరోయిన్. అసలే హిట్స్ లేక ఇబ్బంది పడుతున్నాడు అఖిల్. ఇలాంటి సమయంలో అఖిల్ సరసన పూజాహెగ్డే రొమాన్స్ అనేసరికి సినిమాపై ప్రేక్షకులలో అటెన్షన్ మొదలైంది. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మోస్ట్ ఎలిజిబుల్ మూవీని ఈ ఏడాది వేసవిలో విడుదల చేయాలనీ ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమాలో హీరోహీరోయిన్స్ మధ్య రొమాన్స్ అండ్ లవ్ ట్రాక్ బాగా వర్కౌట్ అయినట్లు చిత్రబృందం చెబుతోంది. ఇదిలా ఉండగా.. గీతాఆర్ట్స్ బ్యానర్ లో నాగచైతన్య 100%లవ్ సినిమా చేసి సూపర్ హిట్ అందుకున్నాడు. అదే సంస్థ మళ్లీ అఖిల్ తో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ సినిమా చేస్తోంది. అలాగే బొమ్మరిల్లు భాస్కర్ కూడా చాలా గ్యాప్ తర్వాత చేస్తున్న సినిమా ఇది. నిజానికి సినిమా ప్రారంభంలో కనిపించిన బజ్ ఇప్పుడు కనిపించడం లేదనే చెప్పాలి. అలాగే పోస్టర్స్ సాంగ్స్ కూడా ఆకట్టుకున్నాయి. సినిమా కూడా జూన్ లో రాబోతుందని ప్రకటించిన గీతాఆర్ట్స్.. ఈ సినిమా గురించి సరిగ్గా ప్రచారం చేయడం లేదనే వార్తలు వినిపిస్తున్నాయి. అదే సంస్థ నుండి వస్తున్న చావుకబురు చల్లగా సినిమాకు చేస్తున్న హడావిడి ఈ సినిమా విషయంలో కనిపించట్లేదు. చావుకబురు చల్లగా మూవీ రిలీజ్ దగ్గర పడింది. అనుకుంటే జూన్ వరకు బ్యాచిలర్ మూవీని కూడా జనాల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ అలాంటి ప్రయత్నాలు ఎక్కడా వినిపించడం లేదు. చాలా సమయం ఉందని అనుకుంటే మాత్రం ఈరోజుల్లో సినిమా ఓపెనింగ్స్ బట్టే డిసైడ్ అయిపోతు న్నాయి. హిట్టా ఫట్టా అనేవి. ఎప్పటికప్పుడు అప్డేట్స్‌తో పాటు ప్రచార కార్యక్రమాలు స్టార్ట్ చేస్తే బాగుంటుందని సినీవర్గాలు చెబుతున్నాయి. ఈ సినిమాను బన్నీవాసు వాసువర్మలు నిర్మిస్తుండగా.. గోపిసుందర్ సంగీతం అందిస్తున్నాడు.

# మళ్లీ 'లెజెండ్ శరవణ' చిత్రం సెట్ పైకి.



కోలీవుడ్: చెన్నైలోని ప్రధాన వస్త్రదుకాణాల్లో శరవణా స్టోర్స్ ఒకటి. ఈ వ్యాపార దుకాణం యజమాని హీరోగా 'లెజెండ్ శరవణ' అనే చిత్రంలో నటిస్తున్నారు. ఈ చిత్రానికి జేడీ – జెర్రీ అనే ఇద్దరు దర్శకులు పనిచేస్తున్నారు. గత యేడాది 10 కోట్ల రూపాయల వ్యయంతో భారీ సెట్ ఒకటి నిర్మించి అందులో ఓ పాటను చిత్రీకరించారు. కానీ, కరోనా వైరస్ మహమ్మారి కారణంగా ఈ చిత్రం షూటింగ్ ఆగిపోయింది. ఈ క్రమంలో ఇపుడు మళ్ళీ చిత్ర షూటింగ్ ప్రారంభమైంది. నగరంలోని ఒక ప్రైవేటు కాలేజీలో విలన్‌గా నటించే బెసెంట్‌నగర్ రవితో.. 'లెజెండ్' శరవణన్ తలపడే పోరాట సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. వైరముత్తు గేయరచన చేయగా, హారీస్ జయరాజ్ సంగీతం అందిస్తున్నారు.

# కేవలం 4 వారాల్లో ఏకంగా 3 సినిమాలు.. స్టార్ హీరోయిన్ ట్రీట్!

బాలీవుడ్ యాక్ట్రెస్ పరిణీతి చోప్రా గురించి ప్రత్యేక పరిచయం అవస రం లేదు. ఎందుకంటే ప్రియాంం కచోప్రా కజిన్ గా సినిమాల్లోకి అడుగుపెట్టిన పరిణీతి.. తనకంటూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకుంది. పదేళ్ల క్రితం కెరీర్ ప్రారంభించిన అమ్మడు.. అంటే 2011లో 'లేడీస్ వర్సెస్ రికీ బౌల్' సినిమాతో హీరోయిన్ అయింది. ఫస్ట్ సినిమాతోనే ఫిల్మ్ ఫేర్ బెస్ట్ ఫిమేల్ డెబ్యూ అవార్డు అందుకుంది. ఆ తర్వాత వరుస అవకాశాలతో తన టాలెంట్ ప్రూవ్ చేసుకుంది. 2012లో ఇషాక్ జాదే.. 2013లో శుద్ధ్ దేశి రొమాన్స్.. 2014లో హసీ తో ఫసీ.. ఇలా వరుస విజయాలతో ఇండస్ట్రీని ఆకర్షించింది. ఇషాక్ జాదే శుద్ధ్ దేశి రొమాన్స్ మూవీలలో పరిణితి రొమాన్స్ యువతకు కిక్కి చ్చిందని చెప్పాలి. అయితే మొదట్లో స్పీడ్ కనిపించింది కానీ ఇప్పుడు పరిణితి పూర్తిగా సెలెక్టీవ్ గా సినిమాలు చేస్తోంది. ప్రస్తుతం అమ్మడి సినిమాల విషయాలు సోషల్ మీడియాలో సందడి చేస్తు న్నాయి. ఈ భామ నుండి కేవలం 4 వారాలలో 3 సినిమాలతో అలరించేందుకు రెడీ అయిపోయిం ది. ప్రస్తుతం బాలీవుడ్ టాక్ ఆఫ్ ది టౌన్ అయింది మిస్ చోప్రా. ఫిబ్రవరి 26న నెట్ ఫ్లిక్స్ మూవీ ద గాళ్ ఆన్ ద ట్రైన్‌తో ఆకట్టుకున్న పరిణీతి.. మార్చ్ 19న సందీప్ ఔర్ పింకీ ఫరార్ తో థియేటర్లోకి రానుంది. ఇష్క్ జాదే నమస్తే ఇం గ్లాండ్ సినిమాల తర్వాత అర్జున్ కపూర్ తో పరిణీతి మూడోసారి జోడికట్టింది. ఆ వెంటనే మార్చి 26న బ్యాడ్మింటన్ ప్లేయర్ సైనా నెహ్వాల్ జీవితం ఆధారంగా తెరకెక్కిన సైనా బయోపిక్ తో సిద్ధమైంది పరిణీతి చోప్రా. సైనా పాత్రకోసం ప్రత్యేకంగా బ్యాట్మింటన్ శిక్షణ తీసుకుని నటించింది సుందరి. మొత్తానికి కేవలం నెలరోజుల వ్యవధిలో మూడు సినిమాలు రావడం విశేషమే. మరో చూడాలి.. ద గాళ్ ఆన్ ద ట్రైన్ మంచి రెస్పాన్స్ తెచ్చుకుంది. మరి మిగతావాటి పరిస్థితి ఎలా ఉందో!



## నిర్మాత దిల్ రాజుకు షాకిచ్చిన బాలీవుడ్ మోడల్.. కోర్టులో పరువునష్టం దావా!

టాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజుకు షాక్ ఇచ్చింది బాలీవుడ్ మోడల్ యాక్ట్రెస్ సాక్షి మాలిక్. ఏకంగా దిల్ రాజు ప్రొడక్షన్ హౌస్ శ్రీ వెంకటేశ్వరా క్రియేషన్స్ బ్యానర్‌పై సాక్షి బాంబే హైకోర్టులో పరువునష్టం దావా వేసింది. ప్రస్తుతం ఈ వార్త ఇండస్ట్రీ వర్గాలతో పాటు సోషల్ మీడియాలో పలు చర్చలకు దారి తీస్తోంది. మరి ఇంతకీ దిల్ రాజు ఏం చేసాడు.. అతనిపై బాంబే హైకోర్టు వరకు ఎలా వెళ్ళింది.. అసలు సాక్షితో దిల్ రాజు వ్యవహారం ఏంటి..? అనంటే.. దిల్ రాజు గతేడాది నాని హీరోగా నిర్మించిన 'వి' సినిమాలో అనుమతి లేకుండా తన ఫోటో ఉపయోగించారని సాక్షి కోర్టులో పరువునష్టం దావా వేసింది. ఆ సినిమాలో మొబైల్ ఫోన్లో కమర్షియల్ సెక్స్ వర్కర్ ఫొటో చూపించే సన్నివేశంలో తన ఫోటో వాడారని సాక్షి కోర్టుకెక్కింది. మోడల్‌గా ఇంస్టాగ్రామ్ లో అరవై లక్షలకు పైగా ఫాలోయింగ్ కలిగి ఉంది సాక్షి. అలాంటి మోడల్ ఫోటోను అభ్యంతరకరమైన సన్నివేశాలలో ఆమె పర్మిషన్ లేకుండా ఉపయోగించడం తప్పని కోర్టు తేల్చిచెప్పింది. అలాగే తక్షణమే వి సినిమాను ఓటిటి నుండి తొలగించాలని ఓటిటి వారిని ఆదేశించింది. ఆమె చెప్పిన సన్నివేశం తొలగించాక.. సాక్షికి ఆమె న్యాయవాదికి సినిమా చూపించిన తర్వాత మళ్లీ సినిమాను ఆయా ఓటిటిలో ప్రదర్శించవచ్చని కోర్టు సెలవి చ్చింది. ప్రస్తుతం అమెజాన్ నుండి వి మూవీ తొలగించారు.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16, Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com